


TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 17 ఆదివారం, జనవరి 18, 2026 , పేజీలు - 12 వెల : 2/-

## తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

- బెంగాల్ అభివృద్ధికి మమత ప్రధాన అడ్డంకి
- చొరబాటుదారులకు తృణమూల్ అండతో నష్టం
- అవినీతి కారణంగా ప్రజలకు చేరని పథకాలు
- బీహార్ తరవాత ఇప్పుడు బెంగాల్ వంతు
- మాల్దా సభలో తృణమూల్‌ను ఏకిపారేసిన ప్రధాని మోడీ




**కోల్‌కతా,జనవరి 17 :** బెంగాల్ ప్రజల పట్ల ఏమాత్రం కనికరం లేని అధికార తృణమూల్ కాంగ్రెస్ ప్రభు త్వాన్ని సాగనంపే సమయం వచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి చొరబాట్లకు తృణమూల్ అండగా నిలవడం పెద్ద సమస్యగా మారిందన్నారు. బీజేపీ అభివృద్ధి మోడల్‌ను జెన్‌జీ తరం విశ్వసిస్తోందని.. ఈసారి బెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ బీజేపీకి పట్టం కడతారనే నమ్మకం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. బృహన్ ముంబై ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం అనంతరం తొలిసారి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దాలో శనివారం నిర్వహించిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. ఈ ఏడాది మిగతా2లో...

## మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

- సర్పంచ్ ఎన్నికల్లో సత్తా చాటాం
- మున్సిపల్ పోరులోనూ బిజెపి హవా చాటుతాం
- రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా



**హైదరాబాద్,జనవరి 17 :** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందించారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ మిగతా2లో...




## పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

- నేడు బయలుదేరనున్న ప్రత్యేక బృందం

**అమరావతి,జనవరి 17:** ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులు ఆకర్షించ డమే లక్ష్యంగా.. ఇప్పటికే పలు మార్లు విదేశీ పర్యటనలకు వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఆదివారం దావోస్ పర్యటనకు బయల్దేరను న్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పర్యటనలో ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పర్యటన ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది. దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో తొలి రెండు రోజుల పాటు మిగతా2లో...

## పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు



● పాలమూరు అన్యాయం చేసిన కెసిఆర్ ● బిఆర్ఎస్ పాలనలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం ● పదేళ్లపాటు ప్రాజెక్టులు కట్టకుండా తీవ్ర నిర్లక్ష్యం ● రూ.1,284 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ● జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన ● జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన సిఎం రేవంత్

**మహబూబ్‌నగర్,జనవరి 17 :** దేశంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. వాటిలో పాలమూరు బిడ్డల శ్రమ దాగి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారి చెమట అందులో ఉంటుందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో రూ. 1,284 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భం గా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. దేశంలోనే అత్యంత వెనుకబడిన మండలం ఈ జిల్లాలోని గట్టు మండలం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం పదేళ్లపాటు పాలమూరు జిల్లా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసింది. కేసీఆర్ పదేళ్లపాటు పాలమూరు జిల్లాకు ఒక్క ప్రాజెక్ట కూడా తీసుకురాలేదని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును 2013లో అప్పటి కాంగ్రెస్ నేతలు సాధించారు. ప్రాజెక్టు పేరు మీద రూ. 23 కోట్లు కాంట్రాక్టర్లకు చెల్లించారు కానీ, ప్రాజెక్టు పూర్తి చేయలేదు. ఉద్దండాపూర్ జలాశయం భూ నిర్వాసితులకు నిధులు చెల్లించలేదు. సంగంబండ వద్ద బండ పగుల గొట్టేందుకు కేసీఆర్ పదేళ్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారు. మిగతా2లో...

## పునర్విభజన పేరుతో జిల్లాల రద్దు

● ప్రభుత్వ ప్రయత్నాలను తిప్పి కొట్టాలి ● పార్టీ శ్రేణులకు కెటిఆర్ పిలుపు



**హైదరాబాద్,జనవరి 17:** ప్రజలకు పరిపాలన ఫలాలు అందకుండా జిల్లాల పునర్విభజన పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జిల్లాల రద్దుపై చేస్తున్న ప్రయత్నాలను తిప్పికొట్టేందుకు ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి నల్లగొండ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ముఖ్య నేతలతో ఆయన మాట్లాడారు. పాలమూరు, నల్గొండ జిల్లాలకు సంబంధించిన పాలమూరు రంగారెడ్డి మిగతా2లో...



## మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు

● రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ● ఎన్నికల సంఘానికి అందనున్న రిజర్వేషన్ల జాబితా

**హైదరాబాద్,జనవరి 17:** తెలంగాణలో మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలకు సంబంధించిన రిజర్వేషన్లను ప్రభుత్వం ఖరారు చేసింది. శనివారం సాయంత్రానికి మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్ల రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి కానుంది. రాత్రికి లేదాఆదివారం ఉదయానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి రిజర్వేషన్ల జాబితా అందజేసే అవకాశం ఉంది. ప్రభుత్వం జీవో ఇచ్చిన వెంటనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు ఎస్ఈసీ సిద్ధంగా ఉంది.

మిగతా2లో...

## లక్కీడ్రాల పేరుతో మోసాలు



- అలాంటి వారిని బొక్కలో తోస్తాం
- ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందే
- నగరపోలీస్ కమిషనర్ సజ్జనార్ హెచ్చరిక

2లో

## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన



● సిపిఐ శతవార్షికోత్సవ సభలో పాల్గొననున్న రేవంత్ ● జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం ● మేడారంలో ఆలయం ప్రారంభించనున్న సిఎం ● అక్కడే కేబినెట్ భేటీకి ఏర్పాట్లు పూర్తి

2లో

# తృణమూల్‌ను సాగనంపే సమయం వచ్చింది

(మొదటి పేజీ తరువాయి)

ప్రథమార్ధంలో బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. రాష్ట్రంలో అవినీతి కారణంగా కేంద్ర పథకాల ప్రయోజనాలు.. పేద ప్రజలకు చేరడం లేదని ప్రధాని ఆరోపించారు. బెంగాల్‌లోని పేదలందరికీ సొంత ఇళ్లు, ఉచిత రేషన్‌తో పాటు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలన్నదే తన కోరిక అని అన్నారు. పేద ప్రజల కోసం పంపిన సొమ్ములను టీఎంసీ నేతలు లూటీ చేస్తున్నారన్నారు. 'టీఎంసీ ప్రభుత్వం నాకు, బెంగాల్ ప్రజలకు శత్రువుగా మారుతోంది' అని తీవ్రంగా ఆక్షేపించారు మోదీ. బెంగాల్ విజన్‌తోనే 2047 నాటికి అభివృద్ధి భారత్ విజన్ సాకారమవుతుందని ప్రధాని అన్నారు. ఒడిశా, త్రిపుర, అస్సాం, బిహార్‌లో బీజేపీ వరుస విజయాలను ప్రస్తావిస్తూ, ఇప్పుడు బెంగాల్‌లో సుపరిపాలనకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఇటీవల చారిత్రక విజయం సాధించిందని, ముఖ్యంగా ముంబై పురపోరు ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించిందని గుర్తుచేశారు. 'ఈసారి బెంగాల్లో మార్పు అవసరముందని నేను చెబుతాను.. బీజేపీ సర్కార్ కావాలి' అని మీరు చెప్పండి.. అంటూ సభికులను మోదీ ఉత్సాహపరిచారు. కేంద్ర పథకాలను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని అడ్డుకోవడంపై విమర్శలు గుప్పిస్తూ.. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అడ్డుకున్న ఏకైక రాష్ట్రం బెంగాల్ అని, పేద ప్రజలకు ఎలాంటి పథకాలు అందనీయడం లేదని మోదీ చెప్పారు. ఇలాంటి క్రూర ప్రభుత్వానికి గుడ్‌బై చెప్పే సమయం వచ్చిందన్నారు. మాల్దాలో ఫ్యాక్టరీలు లేకపోవడంతో మాల్దా, ముర్షిదాబాద్ ప్రజలు ఉద్యోగాల కోసం వలసలు వెళు తున్నారని, మామిడి రైతులు ప్రభుత్వ విధానాలు, వరదల సమయంలో చూపిస్తున్న నిర్లక్ష్యంతో ఎంతో నష్టపోతున్నారని అన్నారు. గంగా, ఫులాహార్ నదీ తీర కోత కారణంగా వేలాది మంది ఇళ్లు కోల్పోయారని, రక్షణ గోడ కోరుతూ ప్రజలు చేస్తున్న ఆర్తనాదాలను టీఎంసీ సర్కార్ ఖాతారు చేయడం లేదని విమర్శించారు. కేంద్రం పంపిన వరద సహాయక నిధులు లబ్దిదారులకు చేరలేదని కాగ్ నివేదకలు కూడా చెబుతున్నాయని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే టీఎంసీ అనుచిత విధానాలకు స్వస్తి చెప్పి, వరదల నివారణకు సమగ్ర పరిష్కారం కల్పిస్తామని, మామిడి సాగు చేసే మాల్దా రైతుల కోసం కోల్డ్ స్టోరేజీ సౌకర్యం కల్పించి ఆర్థికంగా బలపడేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల ఆకాంక్షలను తీర్చడంలో మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని, బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చే భాజపా ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. బిహార్‌లో ఎన్డీయే విజయం సాధించిందని, ఇక బెంగాల్‌కు సమయం ఆసన్నమైందన్నారు. బెంగాల్‌కు అసలైన సవాల్ చొరబాట్లేనని, వీటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. బెంగాల్‌కు అతిపెద్ద సవాల్ చొరబాట్లేనని.. వీటి కారణంగానే మాల్దా, ముర్షిదాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో అల్లర్లు చెలరేగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చొరబాట్ల ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల జనాభా వర్గీకరణలోనూ మార్పు వచ్చిందని, వీటిని అరికట్టడానికి తృణమూల్ కాంగ్రెస్ ఎటువంటి చర్యలు చేపట్టలేదని దుయ్యబట్టారు. రాష్ట్రానికి వరద సహాయ నిధులను 40 సార్లు అందించామని, అయినా అవి అసలైన లబ్ధిదారులకు చేరలేదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కేంద్రం నిధులను తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం కొల్లగొడుతోందని.. ఆ పార్టీ అవినీతి, హింస, బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే పార్టీ అని అన్నారు. టీఎంసీ అధికారం కోల్పోయి.. భాజపా అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. తూర్పు భారత్ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు.

# పాలమూరు బిడ్డల శ్రమతోనే ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

గతంలో పాలమూరు జిల్లా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. జిల్లాలోని ప్రాజెక్టుల గురించి అడగలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చ పెడితే సభకు రాకుండా పారిపోయారని ఎద్దేవా చేశారు. భాజపా ఎంపీలు రాష్ట్రానికి ఐఐఎం సాధిస్తే.. పాలమూరు జిల్లాలోనే భూమి ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. పాలమూరు జిల్లాను వెనకబడిన జిల్లాగా ఇంకా ఎన్నాళ్లు చూపించాలి? పదేళ్లలో రూ.1.80లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ.. ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు ఒక్కటి పూర్తి చేశారు.. అది మూడేళ్లకే కుప్పకూలింది. పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే బాధ్యత నాది. ఇవాళ రాష్ట్రంలో 3.50 కోట్ల మంది పేదలకు రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తున్నాం. గతంలో పదేళ్ల పాటు పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం తొలి ఏడాదిలోనే 4.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసింది. మారీచ, సుబాహులు ఏ రూపంలో వచ్చినా ఈ సారి ప్రజలు తరిమి కొడతారని సీఎం అన్నారు. భారత తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు, విద్యకే తొలి ప్రాధాన్యత ఇచ్చారని, తమ ప్రభుత్వం కూడా వాటికే ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, చిట్టబోయినపల్లిలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం భూమి పూజ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో సీఎం రేవంత్‌రెడ్డి ముఖాముఖి నిర్వహి ంచారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ హయాంలో నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులే ఇప్పటికీ జీవనాధారం అయ్యాయన్నారు. గతంలో భూస్వాములు, దొరల వద్ద లక్షలాది ఎకరాలు ఉండేదదని, భూగరిష్ఠ పరిమితి చట్టం తెచ్చి మిగులు భూములను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచిందని గుర్తు చేశారు. కానీ, ఇప్పుడు పేదలకు పంచేందుకు ప్రభుత్వం వద్ద భూమి లేదని, ఇప్పుడు చేయగలిగింది మంచి విద్య అందించటమేనన్నారు. విద్యతోనే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. నిబద్ధత లేని చదువు వల్ల ప్రయోజనం ఉండదని, ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకోవాలని సూచించారు. 25 ఏళ్లు కష్టపడి చదివితే.. 75 ఏళ్ల వరకు గౌరవంగా జీవించవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ డీకే అరుణ, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు దగ్గరపడుతున్న ఘడియలు

## భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులకు ప్లాన్

**వరంగల్,జనవరి 17:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద మహోత్సవం మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఇంటిల్లిపాది తరలివెళ్లి మొక్కులు చెల్లించడం ఆనవాయితీ. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర సమీపిస్తున్న వేళ ఇప్పటికే చాలా మంది భక్తు లు మేడారం బాట పడుతున్నారు. ఈనెల 28, 29, 30, 31 తేదీల్లో మహాజాతర జరగనుండగా భక్తులను తరలించేందుకు ఆర్టీసీ అధికారులు సమాయత్తం అవు తున్నారు. జాతర జరిగే మూడు రోజుల ముందు నుంచే ప్రత్యేకంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేసేం దుకు ప్రణాళికలు రూపొందించారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాల మీదుగా మేడారా నికి



భక్తులతను సురక్షితంగా తరలించేందుకు భూపా లపల్లి ఆర్టీసీ డిపో అధికారులు సన్నద్ధమయ్యారు. ఈ నెల 25 నుంచి మొదలై జాతర మొదలు ఫిబ్రవరి 1 వరకు ప్రత్యేక బస్సులను నడిపించనున్నారు. 8 రోజుల పాటు భక్తులను తరలించేందుకు ప్రత్యేకంగా 340 బస్సులను సిద్ధం చేశారు. రోజుకు సుమారు 50 ట్రిప్పులను నడిపించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఇందుకు నాలుగు టికెట్ కౌంటర్లను ఏర్పా టు చేస్తున్నారు. సకాలంలో ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయడంలో గతంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపించాయి. ఫలితంగా ప్రైవేటు వాహనాల్లోనే భక్తులు తరలివెళ్లడంతో అతి తక్కువ మంది ఆర్టీసీ సేవలను వినియో గించుకోవాల్సిన పరిస్థితి ఎదురైందనే ఆరోప ణలు వ్యక్తమయ్యాయి. ప్రభుత్వం మహిళల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథ కంలో భాగంగా ఈ జాతరలో ఆర్టీసీలో ఉచిత ప్రయాణాలను కల్పించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న తరహాలోనే సూపర్ లగ్జరీ బస్సులు మినహా ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరీల్లో మేడారానికి తరలివెళ్లే భక్తులకు ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# లక్కీడ్రాల పేరుతో మోసాలు

**హైదరాబాద్,జనవరి 17:** సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు.ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ఎ÷-లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ల దందా బంద్ కావడంతో లక్కీ డ్రా అంటూ కొత్త వేషాలతో వీళ్లు దర్శనమిస్తున్నారని తెలిపారు. ఈ తరహా మోసాలకు పాల్పడే సెలబ్రిటీలైనా, సోషల్‌మీడియా స్టార్లయినా సరే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు.

# ఏప్రిల్ కోటా సేవల విడుదలకు రంగం సిద్ధం

## - 19న విడుదల చేయనున్న టిటిడి

**తిరుమల,జనవరి 17:** భక్తుల సౌకర్యార్థం 2026 ఏప్రిల్ నెలకు సంబంధించిన శ్రీవారి ఆర్జిత సేవలు సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన టికెట్లను ఈ నెల 19న ఉదయం 10 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఎలక్ట్రానిక్ లక్కీడిప్ రిజిస్ట్రేషన్ కోసం ఈ నెల 21న ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ-టికెట్లు పొందిన వారు జనవరి 21 నుంచి 23వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే.. టికెట్లు మంజూరవుతాయి. 22న ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవా, సాలకట్ల తెప్పోత్సవాలు, సాలకట్ల వసంతోత్సవాల టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను మధ్యాహ్నం 3 గంటలకు తితిదే ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణ టోకెన్ల కోటాను విడుదల చేయనున్నారు. ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు బ్రేక్ దర్శన టికెట్ల కోటా, మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, దివ్యాంగులకు ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శన టోకెన్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. 24న ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రవేశదర్శనం రూ.300 టికెట్ల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. అదే రోజు.. మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలో అదె గదుల బుకింగ్ కోటాను విడుదల చేస్తారు. మార్చి నెలకు సంబంధించిన శ్రీవారి సేవ, పరకామణి సేవ కోటాను ఈనెల 27న మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేస్తారు. భక్తులు వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్

# పెట్టుబడులే లక్ష్యంగా దావోస్‌కు సిఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం చంద్రబాబు 20కు పైగా దేశాల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. అంతర్జా తీయ పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో భేటీ అయి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి అవకాశాలపై చర్చించనున్నారు. ఇక, 4 రోజుల పర్యటనలో మొత్తం 36 కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొననున్నట్లు అధికారులు తెలిపారు. ఐబీఎం , గూగుల్ క్లౌడ్, ఏపీ మోలర్ మెర్స్క్ వంటి ప్రముఖ సంస్థల సీఈవోలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు. అలాగే స్విట్జర్లాండ్, యూఏఈతో పాటు పలు దేశాల ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ కానున్నారు. రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమలు, గ్రీన్ ఎనర్జీ, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం అంతర్జాతీయ వేదికపై వివరించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా నిలబెట్టడమే లక్ష్యంగా ఈ పర్యటన జరగనుందని అధికారులు తెలిపారు. దావోస్ పర్యటన పూర్తయ్యాక ఈ నెల 23న సీఎం చంద్రబాబు అమరావతికి తిరిగి రానున్నారని వెల్లడించారు.

# పునర్విభజన పేరుతో జిల్లాల రద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పనుల్లో జరుగుతున్న ఆలస్యం, కృష్ణా జలాల వాటా వంటి కీలక అంశాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. పాలమూరు జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అక్కడి ప్రజలకు ప్రభుత్వం యొక్క సేవలు, అభివృద్ధి అందాల్సిన అవసరాలను వివరించాలన్నారు. కేసీఆర్ పరిపాలన, వికేంద్రీకరణ అనే దృక్పథంతో పాలమూరును అనేక జిల్లాలుగా మార్చిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. పాలమూరు జిల్లా బిడ్డను అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ఆ ఉమ్మడి జిల్లాపై కుట్రతో జిల్లాలను రద్దు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ రెండు అంశాలపై ఎక్కడికక్కడ ప్రజలను సమీకరించే విధంగా చైతన్యపరిచేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. రోవైపు రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రతి మున్సిపాలిటీ వారీగా ప్రత్యేక కార్యాచరణతో, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా సమష్టిగా ముందుకు పోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న ఏకైక కార్పొరేషన్ అయిన మహబూ బ్‌నగర్ పట్టణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని వెల్లడించారు. దీంతోపాటు 20 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హామీల అమలు వైఫల్యాన్ని, మోసాన్ని ఎండగట్టాలని సూచించారు. ఒకప్పుడు తీవ్రంగా వెనుకబడిన నల్లగొండ జిల్లాను బీఆర్ఎస్ హయాంలో ఏ విధంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుతం ఇద్దరు మంత్రులు ఉన్న నల్లగొండ జిల్లాకు ప్రత్యేకంగా చేసిందేమీ లేదని విమర్శించారు. నల్లగొండ పట్టణాన్ని అభివృద్ధి చేసిన తీరును పట్టణ ప్రజలకు వివరించాలన్నారు. గతంలో టీయూఎఫ్ఐడీసీ , పురపాలక శాఖ ద్వారా గతంలో అనేక వందల కోట్ల రూపాయలతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావించాలన్నారు. ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలో మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని, అదే స్ఫూర్తిని మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు హరీష్ రావు, జగదీశ్ రెడ్డి , పలువురు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల రిజర్వేషన్లు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. 10 కార్పొరేషన్లలో ఎస్సీ-1, ఎస్టీ-1, బీసీ-3(ఒకటి మహిళ)లకు కేటాయించారు. జనరల్ కేటగిరీలో ఐదు స్థానాలకు గానూ ఏకంగా నాలుగు స్థానాలను మహిళలకు కేటాయించారు. 121 మున్సిపాలిటీల్లో ఎస్సీ-17, ఎస్టీ-5, బీసీ-38, జనరల్-61 కేటాయించడం జరిగింది.కార్పొరేషన్ల వారీగా రిజర్వేషన్లు... ఇలా ఉన్నాయి. కొత్తగూడెం కార్పొరేషన్ - ఎస్టీ (జనరల్),రామగుండం కార్పొరేషన్- ఎస్సీ (జనరల్),మహబూబ్‌నగర్ కార్పొరేషన్- బీసీ మహిళ, మంచిర్యాల కార్పొరేషన్- బీసీ (జనరల్), కరీంనగర్ కార్పొరేషన్ - బీసీ (జనరల్), ఖమ్మం కార్పొరేషన్- మహిళ (జనరల్), నిజామాబాద్ కార్పొరేషన్- మహిళ (జనరల్), వరంగల్ కార్పొరేషన్- జనరల్, జీహెచ్ఎంసీ - మహిళ (జనరల్) నల్లగొండ కార్పొరేషన్- మహిళ (జనరల్) కు కేటాయించారు.

# నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో సిఎం పర్యటన

**వరంగల్,జనవరి 17:** ఖమ్మం వరంగల్ జిల్లాల్లో సిఎం రేవంత్ రెడ్డి నేడు పర్యటించనున్నారు. ఖమ్మంలో సిపిఐ వందో వార్షికోత్సవంలో పాల్గొననున్నారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరవుతారు. మద్దులపల్లిలో జెఎన్టీయూ కళాశాలకు శంకుస్థాపనతో పాటు, నర్సింగ్ కాలేజీని ప్రారంభిస్తారు. వ్యవసాయ మార్కెట్ ప్రారంభంతో పాటు మున్నేరు లింక్ కెనాల్ ప్రారంభిస్తారు. కూసుమంచిలో వందపడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తారు. ఇకపోతే వరంగల్ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. మేడారంలో అమ్మవారి గద్దెలను ప్రారంభిస్తారు. అనంతరం మేడారంలో కేబినేట్ భేటీ ఉంటుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మంత్రులంతా అక్కడికి చేరుకుంటారు. మేడారంలో జరుగుతున్న సమ్మక్మ-సారలమ్మ జాతర ఏర్పాట్లను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఇప్పటికే పరిశీలించారు. జాతర పనులు తుది దశకు చేరుకున్నాయని ఆమె వెల్లడించారు. ఆ తల్లుల దర్శనం కోసం అన్నివర్గాల ప్రజలు ఈ జాతరకు తరలివస్తారన్నారు. దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని సీతక్క చెప్పారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని వివరించారు. మేడారం భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందన్నారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డికి.. సమ్మక్క సారలమ్మ తల్లులతో ఎంతో భావోద్వేగ బంధం ఉందని గుర్తుచేశారు. అందుకే రూ.260 కోట్లతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టారని చెప్పుకొచ్చారు. జనవరి 18న మేడారంలో దేవాలయాన్ని ప్రారంభించేందుకు సీఎం విచ్చేయనున్నారని తెలిపారు. ఇక్కడే కేబినెట్ సమావేశం సైతం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కేబినేట్‌లో పలు కీలక అంశాలు చర్చించనున్నారు. అలాగే మున్సిపల్ ఎన్నికలపైనా చర్చిస్తారని సమాచారం. ఇకపోతే మేడారం వాట్సప్ చాట్ బాత్‌తోపాటు మొబైల్ యాప్‌నూ విడుదల చేశారు. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో హెల్త్ క్యాంప్, టాయిలెట్ బాక్సులు, రూట్ మ్యాప్‌లు, ట్రాఫిక్ అప్‌డేట్‌లు, సహాయ కేంద్రాల ఫోన్ నంబర్లు, ఫిర్యాదుల నమోదుకు ప్రత్యేక వ్యవస్థ, నీటి సౌకర్యం తదితర అన్ని సౌకర్యాల సమాచారం కోసం వాట్సాప్ నంబర్ 7658912300 అందుబాటులోకి తీసుకొచ్చినట్లు సీతక్క వివరించారు.

# మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవు తుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేంద్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీని గెలిపించాలన్నారు రాంచందర్ రావు. ప్రజల సేవకు కమిట్మెంట్‌తో పనిచేస్తామని, ప్రజలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.

# కల్లూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో చోరీకి దొంగల యత్నం





**చర్చ, సత్తుపల్లి:** ప్రజలంతా సంక్రాంతి పండుగ సంబరాల్లో మునిగి తేలుతున్న సమయం లో ఇదే అదునుగా భావించి ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలో గల ఖాన్ ఖాన్ పేటలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా బ్యాంకు కు సెలవు రోజు కావడంతో తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కట్టర్ సహాయం తో దొంగలు కిటికీ గ్రిల్స్ కట్ చేసి బ్యాంకు లోపలికి ప్రవేశించారు. బ్యాంక్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీం సహాయం తో దర్యాప్తు చేపట్టారు. బ్యాంకు లోని సిసి పూటేజిలను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# షేక్ సుల్తానా పార్థీవ దేహానికి ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య నివాళి


**- కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటానని ఎమ్మెల్యే హామి**






**ఇల్లందు మున్సిపాలిటి:** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డుకు చెందిన షేక్ సుల్తానా శనివారం పరమపదించగా వారి స్వగృహానికి వెళ్లి వారి పార్దివ దేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య. ఈ కార్యక్రమం లో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ బానోత్ రాంబాబు మాజీ మున్సిపల్ చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,
ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాంమహేష్, సిపిఐ నాయకులు బాస శ్రీనివాస్, మాజీ కౌన్సలర్స్ అంకెపాక నవిన్, కుమ్మరి రవిందర్, కమల్ కోరి, నాయకులు కాకటి భార్గవ్, మెరుగు కార్తీక్, దండుగుల శీవ తదితరులు ఉన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థుల ఎంపిక



**చర్చ,సుల్తానాబాద్:** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్)కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ నెల 10న ఎన్టీపీసీ జ్యోతి నగర్ జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఐపీఎస్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారు. అండర్ 8 విభాగంలో రన్నింగ్,లాంగ్ జంప్ పోటీల్లో అద్విత మాన్వి, అండర్10 విభాగంలో లాంగ్ జంప్‌లో బొల్లి దేవాన్ష్, అండర్ 14 విభాగంలో రన్నింగ్ పోటీలో మాటేటి సంప్రీత్ జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 18న ఆదిలాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.
ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. విద్యార్థుల విజయం వెనుక ఉపాధ్యాయుల కృషి, క్రమశిక్షణ, కఠిన సాధన ముఖ్య కారణమని, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మరింత ప్రతిష్ఠ తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ,సతీష్,మమతల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి పాటుపడతా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**చర్చ:- మానకొండూర్ :** తిమ్మాపూర్ మండలం అల్గునూర్ గ్రామంలోని శ్రీగంగమ్మ-కట్ట మైసమ్మ ఆలయ అభివృద్ధికి పాటుపడతానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఎస్డీఎఫ్ కింద 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గంగమ్మ-కట్టమైసమ్మ గుడి ప్రహరీ గోడను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం 8వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామప్రజలు కూడా ఆలయ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అంతేకాకుండా గ్రామానికి సంబ ంధించిన సమస్యలు తన దృష్టికి తీసుకు వస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ కట్టమైసమ్మ గుడి చైర్మన్ గోదుమ వెంకన్న, ధర్మకర్తలు పాశం బాలయ్య, వెంకర్ల నగేష్,జి.కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ జిల్లా కార్యాలయ ఇంచార్జీ గోపు మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణరెడ్డి, కంది అశోక్ రెడ్డి, కాలువ మల్లేశం, కాత కొమురయ్య, చిందం కిష్టయ్య, దాసరి నాగేందర్, ముంజ శ్రీకాంత్, పాశం కిరణ్, ఐతం మహేశ్, నర్సింగాపూర్ సర్పంచ్ పె రుక రవీందర్, మహాత్మానగర్ సర్పంచ్ సంపత్, ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీచర్లకు టార్గెట్

**- పరీక్ష ఫలితాల ఆధారంగా పాయింట్లు**
**- ఓవరాల్ రిజల్ట్స్‌కు ప్రిన్సిపాల్, హెచ్ఎం బాధ్యుడు**
**- ప్రతి ఏటా గ్రేడ్.. తగ్గితే కౌన్సెలింగ్**
**- బదిలీలు, పదోన్నతుల్లో ఇవే కొలమానం**
**- తెలంగాణ విద్యాపాలసీలో కొత్త ట్విస్ట్.. త్వరలో నివేదిక**
**-ఇవ్వాలని కమిటీ నిర్ణయం**
**-టార్గెట్లపై టీచర్ల మండిపాటు**

**చర్చ, ఇల్లందు:** టీచర్లకూ టార్గెట్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. విద్యార్థుల ఫలితాల ఆధారంగా గ్రేడ్లు ఇవ్వనుంది. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల మార్కులను కొలమానంగా తీసుకోనుంది. ప్రభుత్వం నియమించిన విద్యాకమిటీ కూడా ఈ మేరకు సిఫార్సులు చేసేందుకు సిద్ధమైంది. పాఠశాల, కళా శాల స్థాయిలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఈ చర్యలు అనివార్యమని కమిటీలోని సభ్యులు అభిప్రాయపడుతున్నారు. టీచర్లు, లెక్చరర్లలో మరింత జవాబుదారీ తనం పెంచాల్సిందేనని సీఎం సూచించినట్టు తెలిసింది. ఇటీవల భేటీ అయిన విద్యా కమిటీ ఈ అంశంపై లోతుగా చర్చించింది. ఇతర రాష్ట్రాల్లో ఈ తరహా విధానాలు అమలు చేస్తున్నారని కమిటీ సభ్యులు అంటున్నారు. దీనిపై కొంత అధ్యయనం చేయాలని నిర్ణయించారు. పూర్తి వివరాలతో ప్రాథమిక నివేదికను ఫిబ్రవరి మొదటి వారంలో ప్రభుత్వానికి సమర్పిస్తామని ఓ ఉన్నతాధికారి తెలిపారు. మౌలిక వసతులు లేని ప్రభుత్వ స్కూళ్లల్లో వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోకుండా టార్గెట్లు పెడితే సహించేది లేదని ఉపాధ్యాయ సంఘాలు. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

### ఎన్ఈపీ ప్రామాణకం

టీచర్స్ ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండికేటర్స్ ఉండాలని జాతీయ విద్యా విధానం-2020 (ఎన్ఈపీ) సూచిస్తోంది. ఇప్పటి వరకూ ఎన్ఈపీని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. పాఠశాల విద్యలో అనేక ఇబ్బందులున్నాయని చెబుతోంది. అయితే రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు దిగజారుతున్నాయనే విమర్శ ఎక్కువగా వస్తోంది. నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలోనూ ఇది వెల్లడైంది. టెన్త్ విద్యార్థులు సైతం ఇంగ్లిష్, మేథ్స్‌లో 70 శాతం వెనుకబడి ఉన్నారని తెలిపింది. ప్రాథమిక విద్యలో రెండంకెల లెక్కలు కూడా చేసే పరిస్థితి లేదని చెబుతున్నారు.
రాష్ట్ర ప్రభుత్వం చేసిన అధ్యయనంలో ఇంటర్ విద్యలో విద్యార్థులు బట్టీ చదువులతో నెట్టుకొస్తున్నారు. 80 శాతం ప్రభుత్వ కాలేజీల్లో ఫలితాలు పడిపోతున్నాయి. ప్రాక్టికల్స్‌పై కనీస అవగాహన కూడా ఉండటం లేదని తేల్చారు. వీటిని సరిచేయడానికి ఎన్ఈపీలోని కొన్ని విధానాలు అనివార్యమని ప్రభుత్వం నియమించిన తెలంగాణ విద్యాపాలసీ కమిటీ అభిప్రాయపడుతోంది. అయితే ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపిన తర్వాత, పరిస్థితిని వివరించి ఈ విధానం తీసుకొస్తే మేలని కమిటీలోని పలువురు చెబుతున్నారు.

### ఫలితం లేకుంటే పాయింట్స్ డౌన్

పాఠశాల, కాలేజీ స్థాయిలో విద్యార్థుల సంఖ్య, వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత, అందులోనూ ర్యాంకులను కొలమానంగా తీసుకోవాలన్నది కమిటీ సిఫార్సుగా తెలుస్తోంది. దీనిని సబ్జెక్టుల వారీగా కూడా విడగొడతారు. కాలేజీ, స్కూల్‌లో ఫలితాలు 90 శాతం ఉంటే కొన్ని పాయింట్లు ఇస్తారు. కాలేజీ ప్రిన్సిపాల్, స్కూల్ హెచ్ఎంకు ఇది వర్తిస్తుంది. సబ్జెక్టుల వారీగా ఫలితాలను ప్రామాణికంగా తీసుకొని ప్రతీ టీచర్స్‌కు పాయింట్లు ఇస్తారు. బదిలీలు, పదోన్నతుల్లో వీటినే కొలమానంగా తీసుకుంటారు. ఎక్కువ పాయింట్లు వచ్చిన టీచర్‌కు ప్రాధాన్యం ఇస్తారు. ఐదేళ్లుగా సంబంధిత సబ్జెక్టులో 40 శాతం కన్నా తక్కువ ఫలితాలు వస్తున్న టీచర్‌కు తొలి దశలో కౌన్సెలింగ్ చేపట్టాలని సూచిస్తున్నారు. ఆ తర్వాత రెండేళ్లల్లో కూడా ఫలితాల పురోగతి పెరగకపోతే ఏ తరహా చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ సభ్యులు చర్చిస్తున్నారు. ఇంక్రిమెంట్‌లో కోత పెట్టడమా? భవిష్యత్‌లో ఇంక్రిమెంట్ ఇవ్వకుండా ఆపేయడమా? అనే అంశాలపై ఇంకా స్పష్టత రాలేదు.

### ఇది మాల్ ప్రాక్టీస్‌కు దారి తీస్తుంది

ఈ విధానం పాఠశాల, కళాశాలల్లో మాల్ ప్రాక్టీస్‌కు దారి తీస్తుంది. టార్గెట్లు పెడితే విద్యార్థులతో కాపీ కొట్టించే ప్రమాదం ఉంది. దీనివల్ల విద్యా ప్రమాణాలు మరింత తగ్గొచ్చు. అసలు టీచర్లకు స్వేచ్ఛగా పాఠం చెప్పే అవకాశం ఇవ్వడం లేదు. ఫిజిక్స్‌వాలా, ఖాన్ అకాడమీ వారి సాఫ్ట్‌వేర్‌ను ఫాలో అవ్వాల్సి వస్తోంది. టీచర్స్‌కు స్వేచ్ఛ ఇస్తే విద్యార్థి మానసిక పరిస్థితికి తగ్గట్టు పాఠం చెబుతాడు. టార్గెట్లు పెడితే తీవ్రంగా వ్యతిరేకిస్తా.

### టీచర్ల ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది.

ప్రభుత్వ స్కూళ్లకు వచ్చే విద్యార్థులంతా పేద, బడుగు, బలహీన వర్గాల వారే. సామాజిక, ఆర్థిక పరిస్థితుల కారణంగా వారు రెగ్యులర్ రావడం లేదు. దీంతో వారికి పాఠం ఎలా అర్థమవుతుంది? వాస్తవ పరిస్థితిని తెలుసుకోకుండా టార్గెట్లు పెడితే ఉపాధ్యాయుల ఆత్మస్థైర్యం దెబ్బతింటుంది. ఈ విధానం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

### దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తాం

ప్రైవేట్ స్కూళ్లల్లో విద్యార్థులకు పరీక్ష పెట్టి మరీ తీసుకుంటారు. ప్రభుత్వ స్కూళ్లకు ఆ వెసులుబాటు ఉండదు. చురుకైన విద్యారి?థ, కాస్త వెనుకబడిన విద్యార్థి ఎవరైనా తీసుకోవాల్సిందే. వారికి పాఠాలు చెప్పాల్సిందే.
ఇక్కడ డిటెన్షన్ విధానం కూడా లేదు. అలాంటప్పుడు ప్రభుత్వ స్కూళ్లల్లో గ్రేడింగ్ పెట్టడం ఎలా సాధ్యం?
టీచర్లను వేధించే ఇలాంటి చర్యలకు ఏమాత్రం మద్దతు ఇవ్వం.
ఏకపక్ష నిర్ణయాలు
తీసుకుంటే ఆందోళన చేపడతాం.

# బుర్గంపాడు సి హెచ్ సి ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి సిజేరియన్ ఆపరేషన్ చేసిన వైద్యులు

**- జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో ప్రసూతి సేవలు, ప్రసూతి వైద్యులనీ నియమించి జిల్లా నలుమూలల ప్రసూతి సేవలు అందిస్తున్న జిల్లా టీవీవీపీ అధికారులు**
**- ఆసుపత్రి పురోగతి పై హర్షం వ్యక్తం చేసిన ఎం ఎల్ ఏ పాయం, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , డీసీ హెచ్ ఎస్ డా.రవి బాబు, స్థానిక ప్రజలు**



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** బూర్గంపాడు ఆసుపత్రి చరిత్రలో శనివారం రోజు మొట్టమొదటి సీజేరియన్ (పెద్దాపెరేషన్) చేసి ఆసుపత్రి వైద్యులు చరిత్ర సృష్టించారు. సారపాక కి చెందిన బానోత్ మమత అనే 26 ఏళ్ల మహిళకి మొదటి కాన్పు సీజేరియన్ కాగా రెండో కాన్పు కోసం బుర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం కోసం చేరగా పరీక్షించిన ప్రసూతి వైద్యురాలు డా అనూష లక్ష్మి శనివారం సిజేరియన్ ఆపరేషన్ చేసి పండంటి 3 కేజీల మగబిడ్డకు పురుడుపోసారు. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. గతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా ఉన్న ఆసుపత్రి ని 2022 లో వైద్య విధాన పరిషత్ లోకి 30 పడకల ఆసుపత్రి గా మార్చారు. కాకపోతే 30 పడకల కి సరిపడా భవనం, మౌలిక సదుపాయాలు మంజూరు కాలేదు. స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచన మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ చూపి ఆసుపత్రికి కావలసిన మౌలిక సదుపాయాలు, ఆపరేషన్ థియేటర్ కి అవసరమైన పనిముట్లు సమకూర్చారు. జిల్లా ఆసుపత్రుల ప్రధాన సమన్వయ అధికారి డాక్టర్ రవి బాబు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గతంలో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులను, ఇటీవలే ఒక ప్రసూతి వైద్యురాలిని నియమించారు. అలాగే 24 గంటల వైద్య సదుపాయాలు, రక్త పరీక్షల యంత్రాలు, డెంటల్ పరికరాలు ఏర్పాటు చేశారు. వైద్యులు అందుబాటులో లో ఉండడం తో రోగుల సంఖ్య గణనీయంగా పెరిగింది. సుమారు రెండు కోట్ల డీఎంఎఫ్టీ నిధులతో నూతన ఆసుపత్రి భవంతి ని ఆరునెలల క్రితం స్థానిక ఎం ఎల్ ఏ ప్రారంభించగా నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆసుపత్రికి లో మొట్టమొదటి సీజేరియన్ ఆపరేషన్ జరగడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. మెరుగైన సేవలు అందించేందుకు కృషి-ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ముక్కంటేశ్వరావుగత ఒక సంవత్సరం నుండి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు విజయవంతంగా జరుగుతున్నాయని, ఇప్పుడు పెద్ద పరేషన్ చేయడం వల్ల పరిసర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ అవుతున్నాయని, సేవలు మెరుగు పరచ డానికి ఎం ఎల్ ఏ పాయం వెంకటేశ్వర్లు,
జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ప్రత్యేకంగా దృష్టి పెట్టారని, డీసీఎచ్ఎస్ రవి బాబు నిరం తర పర్యవేక్షణ లో అన్ని విధాలుగా ఆసుపత్రి ని అభివృద్ధి చేస్తున్నా మని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ముక్కంటేశ్వరావు తెలిపారు.

### సేవలు మరింత విస్తృతం చేస్తాం -డీసీ ఎచ్ ఎస్ రవి బాబు

ఇటీవలే రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చర్ల మరియు జిల్లాలో ఇతర వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరును రాష్ట్ర సచివాలయం లో సమీక్షించి వైద్య సిబ్బంది ని జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యేకంగా అభినందించారనీ,ఏ జిల్లా లో లేని విధంగా ఈ ఆపరేషన్ తో జిల్లాలో లోని ఉన్న ఏడు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సైతం ఆపరేషన్ థియేటర్ సేవలు, ప్రసూతి సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వచ్చినట్టు అయిందని డీసీ ఎచ్ ఎస్ రవి బాబు తెలిపారు. త్వరలోనే బుర్గంపాడు లో డయాలిసిస్ కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని అతి త్వరలోనే నూతన ఆసుపత్రి భవంతి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. బుర్గంపాడు ప్రజలు సిజేరియన్ ఆపరేషన్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఇక లేదని ఆయన చెప్పారు.
ఈ ఆపరేషన్ లో ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు పిల్లల వైద్య నిపుణులు డా ముక్కంటేశ్వరావు, ప్రసూతి వైద్యురాలు అనూష లక్ష్మి, మత్తు డాక్టర్ డా రామ్ ప్రసాద్,నర్సింగ్ ఆఫీసర్ రేవతి,కరుణశ్రీ,పద్మ,జ్యోతి, నర్సింహ , కవిత ఇతర సిబ్బంది పాల్గొనగా, ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ బలరాం నాయక్, టీవీవీపీ రాష్ట్ర కమీషనర్ డా అజయ్ కుమార్ , జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ , ఐజనూ డా రవి బాబు సిబ్బంది ని అభినందించారు

# మున్సిపల్ ఎన్నికల్లో జెనసేన పార్టీ పోటీ




**చర్చ బెల్లంపల్లి :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ ఎన్నికల్లోనీ 34 వార్డుల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ మంతెన సంపత్ ప్రకటించారు. శనివారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కోల్బెల్టు ప్రాంతంలో జనసేన పార్టీకి ప్రజల్లోఎంతో ఆదరణ ఉందని తెలిపారు. జన సైనికులకు టికెట్లు ఇచ్చేందుకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలోసన్నద్ధమవుతున్నట్లు సంపత్ కుమార్ వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకే పార్టీ అధిష్టానం ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు. జన సైనికులకు టికెట్లు ఇచ్చే విషయంలో వ్యూహరచన చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు మంచిర్యాల కార్పొరేషన్ లో కూడా జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆయన వివరించారు. ఎన్నికల్లో తమ పార్టీ యువతకు, మహిళలకు తగు ప్రాధాన్యతని ఇస్తుందని పేర్కొన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ 34 వార్డుల్లో జనసైనికులు పోటీ చేస్తారని ఆయన స్పష్టం చేశారు. బెల్లంపల్లి మున్సిపాలిటీలో 34 మున్సిపల్ వార్డు స్థానాలను జనసేన పార్టీగెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు జన సైనికులను రాజకీయ నాయకులుగా చేసేందుకు తమకు అవకాశం వచ్చిందని సంపత్ కుమార్ వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బలాన్ని నిరూపిస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేనరాష్ట్ర యూత్ అడహక్ కమిటి సభ్యుడు మాయ రమేష్, విద్యార్థి విభాగం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆవుల సాగర్ బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు సలిగంటి శ్రీనివాస్, మేకల పవన్ కళ్యాణ్, ముదుపు ప్రణయ్ శనిగారపు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మున్సిపల్ రిజర్వేషన్లు తారుమారు ఎట్టకేలకు ఖరారైన వార్డు రిజర్వేషన్లు




చర్చ బెల్లంపల్లి:ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లు ఎట్టకేలకు ఖరారయ్యాయి. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికల రిజర్వేషన్లను విడుదల చేసింది. అయితే ఈసారి విడుదలైన రిజర్వేషన్ల తీరు గత రిజర్వేషన్లకు పూర్తిగా భిన్నంగా ఉండటంతో ఆశావహుల ఆశలు గల్లంతయ్యాయి.మొత్తం 34 వార్డులు ఉన్న బెల్లంపల్లి మున్సిపాలిటీలోఎస్టీ -- 1ఎస్సీ -- 10బీసీ -- 6 జనరల్ (యు.ఆర్) -- 17వార్డులకు రిజర్వేషన్లు కేటాయించారు.అదేవిధంగా మున్సిపల్ చైర్పర్సన్ రిజర్వేషన్ కూడా మారింది. గతంలో ఎస్సీ మహిళకు కేటాయించిన చైర్పర్సన్ పదవిని ఈసారి మహిళా జనరల్ (డబ్ల్యూ ) గా మార్చారు. ఈ మార్పు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

**బెల్లంపల్లి వార్డు వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి:**
వార్డు నెం.1 -- ఎస్సీ (డబ్ల్యూ),వార్డు నెం.2 -- ఎస్సీ (జీ),వార్డు నెం.3 -- యు.ఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.4 -- ఎస్సీ (డబ్ల్యూ),వార్డు నెం.5 -- యు.ఆర్ (జీ),వార్డు నెం.6 -- యు.ఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.7 -- యు.ఆర్ (జీ),వార్డు నెం.8 -- యు.ఆర్ (జీ),వార్డు నెం.9 -- ఎస్సీ (జీ),వార్డు నెం.10 -- బీసీ (డబ్ల్యూ),వార్డు నెం.11 -- యు.ఆర్ (డబ్ల్యూ),వార్డు నెం. 12 -- ఎస్టీ (జీ),వార్డు నెం.13 -- బీసీ (జీ),వార్డు నెం.14 -- ఎస్సీ (జీ),వార్డు నెం.15 -- యు.ఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.16 -- బీసీ (జీ),వార్డు నెం.17 -- బీసీ (జీ),వార్డు నెం.18 -- బీసీ (డబ్ల్యూ),వార్డు నెం.19 -- యు.ఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.20 -- యు.ఆర్ (జీ),వార్డు నెం.21 -- యు.ఆర్ (జీ),వార్డు నెం.22 -- ఎస్సీ (డబ్ల్యూ),వార్డు నెం.23 -- ఎస్సీ (డబ్ల్యూ),వార్డు నెం. 24 -- ఎస్సీ (డబ్ల్యూ),వార్డు నెం.25 -- యు.ఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.26 -- ఎస్సీ (జీ),వార్డు నెం.27 -- ఎస్సీ (జీ),వార్డు నెం.28 -- యు.ఆర్ (జీ),వార్డు నెం.29 -- యు.ఆర్ (జీ),వార్డు నెం.30 -- బీసీ (డబ్ల్యూ),వార్డు నెం.31 -- యు.ఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.32 -- యు.ఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.33 -- యు.ఆర్ (డబ్ల్యూ),వార్డు నెం.34 -- యు.ఆర్ (జీ) ఈ రిజర్వేషన్ల కారణంగా చాలామంది ఆశావహులు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారు. తమకు అనుకూలంగా రిజర్వేషన్లు కేటాయించిన వార్డులే దిక్కుగా మారాయని రాజకీయ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల మార్పులు ఆశావహుల అంచనాలను తలకిందులు చేశాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
మొ త్తంగా మారిన రిజర్వేషన్లు బెల్లంపల్లి రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి.

# కార్మిక--రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

**- ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి రవి కుమార్, సీ ఐ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ ల డిమాండ్**



చర్చ బెల్లంపల్లి:బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో శనివారం నిర్వహించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సీఐటీయూ, ఏఐఏడబ్ల్యూ, ఏఐకేఎస్ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి రవికుమార్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం ద్వారా కార్మికుల సంఘ స్వేచ్ఛ, సమ్మె హక్కులు హరించబ డుతున్నాయని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలనే ఉద్దేశంతో కొత్త చట్టాన్ని తీసుకురావడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఉపాధి హామీ పనిదినాలను 200 రోజులకు పెంచాలని, కేంద్రం నిధుల వాటాను తగ్గించకుండా యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.అలాగే రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో పైళ్ల ఆశయ్య, శనిగారపు అశోక్, కోరెంగ మాల, సమ్మక్క, చల్లూరి దేవదాస్, గోమాస అశోక్, పాగిడి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వఅనుచిత విధానాలపై ఉద్యమించాలి

**● త్వరలో యువజన కమిటీల ఏర్పాటు**




చర్చ:- మానకొండూర్ :యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి కేంద్ర ప్రభుత్వఅనుచిత విధానాలపై ఉద్యమించాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి యువజన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.శనివారం ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ లో యువజన కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు అట్ల అనిల్ అధ్యక్షతన జరిగిన యూత్ కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల నియోజకవర్గస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు పని కల్పించేందుకు ఉద్దేశించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర పన్నుతోందని, అందులో భాగంగానే ఆ పథకానికి పెట్టిన మహాత్మాగాంధీ పేరును తొలగించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ కార్మికులను చైతన్యవంతులను చేయాలన్నారు. ముఖ్యంగా ఉపాధి హామీ పని ప్రదేశాలలో కార్మికులను కలిసి కేంద్రం వైఖరిని, తద్వారా కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని ఆయన కోరారు. కేంద్ర విధానాలను ఎండగడుతూనే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన కార్యకర్తలు కష్టపడి పని చేయాలని శివచరణ్ రెడ్డి కోరారు. కష్టపడ్డోళ్లను పార్టీ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తుందని, ఇందుకు తానే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే యువజన కమిటీలను ఏర్పాటు చేస్తామని, ఈ కమిటీల్లో కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలకు చోటు కల్పిస్తామన్నారు. యువజన కార్యకర్తలను కార్యోన్ముఖులను చేయాలనే ఉద్దేశంతో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించతలపెట్టినట్టు ఆయన వివరించారు.నియోజకవర్గస్థాయి సమావేశానికి ఇక్కడ హాజరుతోనే నియోజవర్గాల పర్యటనకు శ్రీకారం చుట్టినట్టు ఆయన తెలిపారు.యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమం చేపట్టినా వాటి వివరాలను మనకోసం ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో తప్పకుండా పొందుపర్చాలన్నారు. రాహుల్ గాంధీతోసహా ఇతర అగ్ర నాయకులంతా ఈ యాప్ లో మనం చేపడుతున్న కార్యక్రమాల గురించి తెలుసుకుంటున్నారని ఆయన చెప్పారు.ప్రతి యువజన కార్యకర్త తప్పని సరిగా యాప్ ను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రో షిని, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ పెద్దెల్లి తేజ స్విని, కొమ్ము జోహార్, కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, జిల్లా మహిళా యూత్ కాంగ్రెస్ ఇ న్ ా ్ చ రి త ే జ స ి ్వ ని , యువ జన కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు ముంజ స్వాతి, మానకొండూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండ్రా సురేష్, తివ్మాపూర్ మండల అధ్యక్షులు మణికంఠ, ముక్కెర సతీష్ కు మార్, తుర్తి అరవింద్, రాజేశ్వరితోపాటు నియోజవర్గంలోని ఆ రు మండలాలకు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం



చర్చ:వైరా :వైరా మండల పరిధిలోని ముసలమడుగు గ్రామంలో గల అంగన్వాడి కేంద్రం లో శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.అంగన్వాడి సూపర్వైజర్ టి సరిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్పంచ్ తడికి మల్ల నాగార్జున, ఉప సర్పంచ్ కొరివి రాంబాయి చేతుల మీదుగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించినారుఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం లో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అని తెలిపారు.అంగన్వాడీ కేంద్రంలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం " లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డి నాగేశ్వరరావు, అంగన్వాడి టీచర్ లు వి సంపూర్ణ , బి మాధవి ,కే రాధా రుక్మిణి, కే ఆరాధన, స్థానిక స్కూల్ టీచర్లు ఉషారాణి, సుభాషిని అంగనవాడి ఆయాలు బి కృష్ణకుమారి, ధనమ్మ , గ్రామ దీపిక,కోటమ్మ , గ్రామ నాయకులు సిహెచ్ శ్రీనివాసరావు జె.కృష్ణ వి బాబురావు అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇల్లందు పోటోగ్రాఫర్స్, విడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్

- ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య






చర్చ, ఇల్లందు:ఫోటోగ్రాఫర్స్ పితామహుడు లూయిస్-జాకస్-మండె డాగ్యురె చిత్ర పటానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళులు అర్పించారు.అనంతరం ఖమ్మం, మణుగూరు క్రికెట్ జట్ల మధ్య టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్ కు విచ్చేసిన ఎమ్మెల్యే ని పోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు,సింగరేణి జిఎం వీసం కృష్ణయ్య, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల రామ మహేష్, మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరావు, యదలపల్లి అనసూయ, సర్పంచులు బానోత్ శారద, అరెం ప్రియాంక, నాయకులు కాకటి భార్గవ్,ఈసం లక్ష్మణ్, దండుగుల శివ, టౌన్ మహిళా అధ్యక్షురాలు గాలపల్లి స్వరూప, పోటో గ్రాఫర్స్ టౌన్ ప్రెసిడెంట్ మారుతి ప్రకాష్, పొటోగ్రాఫర్స్ ఆర్గనైజర్స్ సుమిత్ర, బియన్ని సుదర్శన్, పప్పు, జగదీష్, సెక్రెటరి ఆకుల రమణ, యునస్, మదన్, నవిన్, అశోక్ తదితరులు పాల్గోన్నారు

# ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 4, 5 వార్డులలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రచారం





చర్చ, ఇల్లందు:గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలుపించవల్సిందిగా ఎమ్మెల్యే కనకయ్య కోరారు. జరుగుతున్న అభివృద్ధి మీ కళ్ళ ముందు కనిపిస్తుంది. మీ ఓటుతో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించమని కోరారు. పదేళ్ళు పాలించిన నాయకులు ఒక్క ఇళ్ళు అయిన మున్సిపాలిటికి తెచ్చారా అని, బిఆర్ఎస్ నాయకులు ఇంటికి వస్తే అడుగమని కోరారు.వార్డులో ఉన్న కుటుంబాలు ఎమ్మెల్యేకి సాదర స్వాగతం పలికాయి.ఇంటికి విచ్చేసిన ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి విజయం మనదే అంటూ వార్డు ప్రజానికం చాటి చెప్పారు. ఉచిత విద్యుత్, సన్న బియ్యం,రేషన్ కార్డులు, వడ్డీలేని ఋణాలు వంటి పధకాలతో ప్రజలలో ప్రభుత్వం విశేష ఆదరణ పొందిందన్నారు. వార్డులో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించారు. 4వ వార్డులో షాట్ సర్క్యుట్ తో కాలిన ఇంటిన పరిశీలించారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయం కు పుస్తకాల వితరణ




చర్చ, కొత్తగూడెం /సింగరేణి:సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సెంట్రల్ ఆటో వర్క్ షాప్ సూపర్ డెండెంట్ ఇంజనీర్ డిపార్ట్మెంట్లో పనిచేయుచున్న ఆర్ రామ శేషయ్య జిల్లా గ్రంథాలయమునకు ఇంజనీరింగ్ బుక్స్, నీట్ , ఐఐటి, జేఈఈ సంబంధించిన పుస్తకాలను వితరణగా ఇచ్చారు. వారిని గ్రంథాలయం తరఫున గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అభినందించారు. ఇలాంటి దాతలు ముందుకు వస్తేనే గ్రంథాలయాల పోటీ పరీక్షల విద్యార్థులకు లాభం చేకూరుతుందని, దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి.మణి మృదుల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాల విద్యార్థిని విద్యార్థులు పాఠకులతో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన చల్ గల్ విద్యార్థి



చర్చ, జగిత్యాల : చలిగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి కౌశిక్ రాష్ట్ర స్థాయి లో జరగనున్న అథ్లెటిక్స్ కు ఎంపికయ్యాడు. ఇటీవలే మెట్ పల్లి లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి 18వ తేదీ నుండి అదిలాబాద్ లో జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జిల్లా తరుపున పాల్గొననున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లతా దేవీ తెలిపారు. ఈ సందర్భముగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి కౌశిక్ ను పిడి వెంకట లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు లతాదేవి, పాఠశాల చైర్మన్ నిరటి సుకన్య, సర్పంచ్ జున్ను రాజేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం,
జనవరి 18, 2026



# చిన్న మునగాలలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

- గ్రేస్ జనరల్ హాస్పిటల్ వారికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ సర్పంచ్ పూనాటి బాబు





చర్చ:వైరా : పేదలకు మారుమూల ప్రాంతాల వారికి ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందుల అందించి ఆరోగ్య సేవలు చేయడం అభినందనీయమని సర్పంచ్ పునాటి బాబు అన్నారు.శనివారం స్థానిక నియోజకవర్గ కేంద్రంలో గల కొణిజర్ల మండలం చిన్న మునగాల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్లవారు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ పూనాటి బాబు ప్రారంభించారు. గ్రేస్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నరసింహారావు, డాక్టర్ కొమ్ము ప్రశాంత్ సిబ్బందితో కలిసి సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు, పలువురు గ్రామ పెద్దలు, హాస్పటల్ సూపర్వైజర్ అరుణ్ సందీప్,లోకల్ కన్వీనర్ మోదుగు వినోద్ కుమార్,సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిఐటియూ 17వ రాష్ట్ర మహాసభలు

- రాబోయే మూడేళ్ళ ప్రణాళిక, కార్మికుల సమస్యలే ప్రధాన ఎజెండా
- మహాసభలు విజయవంతం చేయాలని సిఐటియూ పిలుపు



చర్చ, కోల్ బెల్ట్:మందమర్రి పట్టణంలో రెండు రోజులపాటు సిఐటియు 17 వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిఐటియు అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వేజ్ బోర్డు సభ్యులు మంద నరసింహారావు, గౌరవాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య తెలిపారు, శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో సింగరేణి పరిరక్షణ, కార్మికుల సమస్యలపై అనుసరించే విధివిధానాలతో పాటు పలు అంశాలను చర్చించడం జరుగుతుందని అన్నారు, గుర్తింపు సంఘం ఏ ఐ టి యూ సి తో పాటు ఐ ఎన్ టి యు సి సంఘం కూడా యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికులను పట్టించుకోవడంలేదని వాపోయారు, రాష్ట్ర ప్రభుత్వం 48 వేల కోట్ల రూపాయలు సింగరేణికి బకాయిలు ఉందని వాటిని సింగరేణి యాజమాన్యం వసూలు చేసుకోకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఆదాయాన్ని ఫుట్ బాల్ మ్యాచ్ లకు ఇతరాత్ర ఖర్చులకు వాడుకుంటుందని ఏద్దేవా చేశారు, ఇప్పటికైనా కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావనీ గుర్తు చేశారు, అలాగే రెండు రోజులపాటు నిర్వహించే సిఐటియు రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, జడల ప్రవీణ్, నామని సురేష్, అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి జోరుక వెంకటేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగట్టు జాతర పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే





చర్చ:- మానకొండూర్ :శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలోని శ్రీ మత్స్యగిరీంద్రస్వామి వారి జాతర పోస్టర్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. శనివారం ఆయన ఆలయ సన్నిధిలో ఈ పోస్టర్ ను ఆలయ చైర్మన్ కోరం రాజిరెడ్డితో కలిసి ఆవిష్కరించారు. అంతకు ముందు ఆలయంలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శఠగోపం పెట్టి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఏ.సుధాకర్, ఆలయ అర్చకులు శేషం మురళీధరస్వామి,ధర్మకర్తలు రామగిరి తిరుమల, ఎం.లక్ష్మణరావు, మీస రవీందర్, తాడిచెర్ల తిరుపతి, కె.రత్నం, ఎద్ల తిరుపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వాగౌడ్, ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, పార్టీ నాయకులు తాడిచర్ల తిరుపతి, కవ్వ పద్మ, గట్టు తిరుపతి, గొట్టె మధు తదితరులు పాల్గొన్నారు.

# బాలు అచ్చయ్య కు నివాళులు

– సంతాపం తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



చర్చ, సుజాతనగర్:సిపిఐ మండల నాయకుడు బాలు అచ్చయ్య పరమపదించారు. బాలు అచ్చయ్య మృతదేహానికి సాబీర్ పాషా నివాళులర్పించారు.బాలు అచ్చయ్య మృతి పట్ల షేక్ షాబీర్ పాషా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాలు అచ్చయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# ఒక్క ఛాన్స్ ప్లీజ్ మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

- అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే కేంద్రం నుండి అధిక నిధులు తెస్తాం
- అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తాం
- కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి
- బీఆర్ఎస్ కు ఓటేస్తే... గెలిచిన వాళ్లంతా మళ్లీ కాంగ్రెస్ గూటికే వెళతారు
- కరీంనగర్, నిజామాబాద్, బైంసా, నిర్మల్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలతో మజ్లిస్ దోస్తీ
- బీజేపీ గెలిచే చోట ఓట్లను తారుమారు చేసి మజ్లిస్ కు అధిక సీట్లు వచ్చేలా డీలిమిటేషన్ పేరుతో కుట్ర చేసిన కాంగ్రెస్
- కాంగ్రెస్, మజ్లిస్, బీఆర్ఎస్ కుట్రలను చిత్తు చేస్తాం
- మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటాం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పైసలను నమ్ముకుని గెలవాలనుకుంటున్నాయి
- బీజేపీ ప్రజలను నమ్ముకుని ఎన్నికల్లోకి వెళుతోంది
- అభివృద్ధి, ప్రజా సమస్యలు, హిందుత్వం....ఈ 3 అంశాలే బీజేపీ ఎన్నికల ఎజెండా
- ఇక నుండి పోలింగ్ జరిగే వరకు ఒక్కో ఇంటికి 6 సార్లు వెళ్లండి
- వార్డుల వారీగా సమస్యలున్న చోటకే వెళ్లి భరోసా ఇవ్వండి



చర్చ :-బ్యూరో కరీంనగర్ :రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి. మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం. అత్యధిక కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు గెలిపిస్తే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రిని ఒప్పించి కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి బీజేపీ పాలిత మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను అభివృద్ధి చేస్తాం."అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రం నుండి వస్తున్న నిధులతోనే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో నయాపైసా కూడా పట్టణ స్థానిక సంస్థల్లో ఖర్చు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి దమ్ముంటే రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలి"అని సవాల్ విసిరారు. సికింద్రాబాద్ లోని క్లాసిక్ గార్డెన్ లో జరిగిన 'బీజేపీ మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమ్మేళనం'లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన ప్రసంగంలోని ముఖ్యాంశాలు.కాంగ్రెస్ పార్టీ 'జై శ్రీరాం' అంటే కూడా భయపడుతోంది. జై శ్రీరాం బీజేపీ సభ్యత్వం తీసుకున్నారు.. చెక్ చేసుకోవాలని ఎంపీ అరవింద్ అంటే గాంధీ భవన్ లో బీజేపీ సభ్యత్వాలపై ఆరా తీస్తున్నారట. ప్రజలంతా బీజేపీ కార్యకర్తలు, నాయకులను చూడగానే 'జై శ్రీరాం' అని అంటున్నారు. శ్రీరాం వారసులు బీజేపీ వాళ్లేనని జనమే గుర్తించారు.ఫిబ్రవరి 15లోపు ఎన్నికలు జరిగే అవకాశముంది. ఈనెల 28లోపు షెడ్యూల్ వెలువడే అవకాశం ముందని చర్చ జరుగుతోంది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు లక్కీ హ్యాండ్. రాష్ట్రమంతా బీజేపీకి మంచి వాతావరణం ఉంది. గతంకంటే అధిక పంచాయతీ స్థానాలను గెలుచుకున్నాం. అర్బన్ లో బీజేపీకి పూర్తి అనుకూలంగా ఉంది. మున్సిపల్ ఎన్నికల్లోనూ అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను కైవసం చేసుకుంటాం. ఆయన ఆధ్వర్యంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామేమో... క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ లేదు. ఎందుకంటే బీఆర్ఎస్ నుండి ఎవరు గెలిచినా మళ్లీ కాంగ్రెస్ లోకే వెళతారు. ఆ పార్టీ నుండి పోటీ చేయడానికి ఆసక్తి కూడా చూపడం లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ ఉండబోతోంది.అభ్యర్థుల ఎంపికపై సర్వేలు నిర్వహించాలి. కార్యకర్తలు గెలిచే అవకాశమున్న చోట వాళ్లకు మాత్రమే టిక్కెట్ ఇవ్వాలి. కష్టపడితే గెలుస్తామనుకున్న చోట కూడా వాళ్లకే టిక్కెట్లు ఇచ్చి గెలిపించుకుందాం. ఇక ఏం చేసిన కార్యకర్త గెలిచే అవకాశం లేదని అనుకుంటే ఇతర పార్టీల్లో మంచి పేరున్న నాయకులను బీజేపీలోకి తీసుకుందాం. అంతిమంగా గెలుపే ప్రాతిపదికన టిక్కెట్లు ఇవ్వాలి. కాంగ్రెస్ ముక్త్ భారత్ బీజేపీ లక్ష్యం. దేశంలో 3 రాష్ట్రాలకే కాంగ్రెస్ పరిమితమైంది. హిమాచల్ ప్రదేశ్, కర్నాటకలో బీజేపీ గెలవు ఖాయమైంది. ఇక మిగిలింది తెలంగాణ. బెంగాల్, తమిళనాడు, అస్సాం ఎన్నికల తరువాత జాతీయ నాయకత్వం దృష్టి మొత్తం తెలంగాణ మీదే ఉండబోతోంది. 2028 ఎన్నికల్లో బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరు. ఎన్నికల హామీలతో మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలంతా రడీగా ఉన్నారు. ఇది గమనించే బీఆర్ఎస్ నేతలు గత కొద్దిరోజులుగా ఏదో పోరాటాలు చేస్తున్నట్లు గ్రామాలాడుతూ ఓట్లు దండుకోవాలని చూస్తోంది. కరీంనగర్, నిజామాబాద్, బైంసా, నిర్మల్ వంటి ప్రాంతాల్లో బీజేపీ గెలుస్తుందనే సర్వేలు చెబుతున్నాయి. కానీ డీలిమిటేషన్ పేరుతో ఓట్లను తారుమారు చేసి ఎంఐఎంకు ఎక్కువ సీట్లు వచ్చేలా కాంగ్రెస్ కుట్ర చేసింది. మజ్లిస్ పార్టీలో రెండు వర్గాలున్నాయి. ఒక వర్గం కాంగ్రెస్ తో, ఇంకో వర్గం బీఆర్ఎస్ తో కలిసి పనిచేస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో మజ్లిస్ కు 10, 12 సీట్లు వచ్చినా అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ సహకారంతో మేయర్ సీటును కైవసం చేసుకోవాలని చూస్తున్నాయి. అదే సమయంలో ఆ పార్టీలకు డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధి, ప్రజా సమస్యలు, హిందుత్వ అంశాలే బీజేపీ ప్రధాన ఎజెండా. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 2014కు ముందు, ఆ తరువాత జరిగిన అభివృద్ధి గురించి బేరీజు వేయాలని ప్రజలను కోరదాం. మున్సిపాలిటీల్లో అంతో ఇంతో అభివృద్ధి జరుగుతోందంటే కేంద్ర నిధులవల్లే. స్మార్ట్ సిటీ, స్వచ్ఛ భారత్, పీఎం ఆవాస్ యోజన, అమృత్ పథకాల పేరుతో వేల కోట్ల నిధులిస్తోంది. ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను కోరదాం. అప్పుడు ప్రజల్లో బీజేపీకి ఎందుకు అవకాశం ఇవ్వాలనే అంశంపై చర్చ జరుగుతుంది. బీజేపీని అత్యధిక మున్సిపాలిటీలను, కార్పొరేషన్లను అప్పగిస్తే... కిషన్ రెడ్డి, రామచంద్రరావు, నేను ఢిల్లీ వెళ్లి ప్రధానిని కలిసి ఒప్పించి ఆయా మున్సిపాలిటీలకు అధిక నిధులు తెస్తాం. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం. అవసరమైతే సీఎస్సార్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి పేరుతో బీజేపీ ప్రజల్లోకి వెళుతుంటే... మజ్లిస్ తో కలిసి కాంగ్రెస్, బీఆర్ఎస్ మతం పేరుతో ఎన్నికల్లో వెళ్లాలని చూస్తున్నాయి. హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరుగుతున్నాయి. అసదుద్దీన్ ఒవైసీ మాత్రం హిందువులే వాళ్ల ఆలయాలపై దాడులు చేస్తున్నారని విష ప్రచారం చేస్తున్నారు. ఆ ఖర్మ హిందువులకు పట్టలేదు. హిందువులు తమ ఆలయాలపై దాడులు చేసిన దాఖలాల్లేవ్. నిజానికి వాళ్లే ప్రార్థనా మందిరాలపై దాడులు చేసిన దాఖలాలున్నాయి. మక్కా మసీద్ పై బాంబు పేలుళ్లకు పాల్పడిందెవరో అందరికీ తెలుసు. ముస్లిం, క్రిస్టియన్ల గురించి కాంగ్రెస్, బీఆర్ఎస్ మాట్లాడుతున్నాయి. 80 శాతమున్న హిందువుల పక్షాన మాట్లాడే ఏకైక పార్టీ బీజేపీయే. ఈ విషయాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లండి. వాడ వాడలా వెళ్లి ప్రజల సమస్యలు ఉన్న చోటకు వెళ్లి బీజేపీని గెలిపిస్తే ఆ సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇవ్వండి. ఒక్కో ఇంటికి 6 సార్లు వెళ్లండి. ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయండి. డివిజన్ల వారీగా ర్యాలీలు తీయండి. ఎందుకంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పైసలను నమ్ముకుని గెలవాలను కుంటున్నాయి. బీజేపీ మాత్రం ప్రజలనే నమ్ముకుని ఎన్నికలకు వెళుతోంది. టిక్కెట్లు రానివారు బాధపడొద్దు. వాళ్లకు పార్టీ పదవులు ఇస్తాం. అవసరమైతే నామినేటెడ్ పదవులిస్తాం. కలిసి కట్టుగా పనిచేసి మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరేద్దాం...

# కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీ/కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు – జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్, అశ్వరావుపేట మున్సిపాలిటీ మరియు ఇల్లందు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెలిపారు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మరియు నిబంధనలు చేయాలని కోరారు, ప్రకారం పూర్తి పారదర్శకతతో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లో మొత్తం 60 వార్డులున్నాయి. వీటిలో ఎస్టీ 11, ఎస్సీ 12, బీసీ 7, సాధారణ మహిళలు 30 మరియు అన్‌రిజర్వ్ 14 వార్డులు ఉన్నాయి. ఎస్టీ వార్డులు 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32 గా ఖరారు అయ్యాయి. వీటిలో ఎస్టీ మహిళలు 34, 52, 31, 23, 9, జనరల్ వర్గానికి 20, 33, 19, 3, 48, 32 అనుగుణంగా ఉన్నాయి. ఎస్సీ వార్డులు 18, 47, 24, 13, 26, 17, 43, 15, 12, 27, 35, 28; మహిళలు 18, 13, 27, 15, 12, 35, జనరల్ 47, 24, 26, 17, 43, 28 గా ఉన్నాయి. బీసీ వార్డులు 46, 59, 21, 60, 30, 55, 53; మహిళలు 46, 60, 21, జనరల్ 59, 30, 55, 53. సాధారణ మహిళలు 10,5,11,54,36,7,22,4,56,8,41,37,57,2,1,16 అన్‌రిజర్వ్ వార్డులు 5, 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 58 గా నిర్ణయించబడ్డాయి.

అశ్వరావుపేట మున్సిపాలిటీ 22 వార్డులతో ఉంది. ఎస్టీ 3 (12, 14, 9) వార్డులు, వీటిలో మహిళ 12, జనరల్ 14, 9. ఎస్సీ 4 (2, 21, 7, 22), మహిళలు 2, 21, జనరల్ 7, 22. బీసీ 4 (1, 3, 4, 5), మహిళలు 4, 5, జనరల్ 1, 3. సాధారణ మహిళలు 6 (6, 8, 15, 16, 17, 20), అన్‌రిజర్వ్ 5 (10, 11, 13, 18, 19) గా ఖరారు అయ్యాయి.

ఇల్లందు మున్సిపాలిటీ 24 వార్డులతో ఉంది. ఎస్టీ 2 (3, 11), మహిళ 11, జనరల్ 3. ఎస్సీ 4 (12, 14, 21, 24), మహిళలు 12, 24, జనరల్ 14, 21. బీసీ 6 (2, 9, 10, 13, 15, 17), మహిళలు 2, 9, 15, జనరల్ 10, 13, 17. సాధారణ మహిళలు 6 (4, 5, 6, 16, 18, 19), అన్‌రిజర్వ్ 6 (1, 7, 8, 20, 22, 23) గా ఖరారు అయ్యాయి.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వివరించారు, ఈ రిజర్వేషన్లు 2011 జనాభా ఆధారంగా, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు మరియు మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సంబంధిత మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది మరియు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డులకు సంబంధించిన రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల మేరకు పూర్తి పారదర్శకతతో ఈ ప్రక్రియను నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారుల సమక్షంలో లాటరీ ప్రక్రియ కొనసాగినట్లు తెలిపారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్లో మొత్తం 60 వార్డులు ఉండగా, వాటిలో షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ఎస్టీ)కు 11 వార్డులు, షెడ్యూల్డ్ కాస్ట్స్ (ఎస్సీ)కు 12 వార్డులు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (బీసీ)కు 7 వార్డులు, సాధారణ మహిళలకు 30 వార్డులు, అన్‌రిజర్వ్ కేటగిరీలో 14 వార్డులు కేటాయించినట్లు తెలిపారు.

### ఎస్టీ కేటగిరీ:

ఎస్టీకి కేటాయించిన 11 వార్డుల నెంబర్లు 20, 34, 9, 33, 23, 19, 3, 48, 31, 52, 32గా ఖరారయ్యాయి. ఇందులో ఎస్టీ మహిళలకు 34, 52, 31, 23, 9 వార్డులు, ఎస్టీ జనరల్‌కు 20, 33, 19, 3, 48, 32 వార్డులు కేటాయించారు.

### ఎస్సీ కేటగిరీ:

ఎస్సీకి మొత్తం 12 వార్డులు రిజర్వ్ చేయగా, వార్డు నెంబర్లు 18, 47, 24, 13, 26, 17, 43, 15, 12, 27, 35, 28గా నిర్ణయించారు. వీటిలో ఎస్సీ మహిళలకు 18, 13, 27, 15, 12, 35 వార్డులు, ఎస్సీ జనరల్‌కు 47, 24, 26, 17, 43, 28 వార్డులు కేటాయించినట్లు తెలిపారు.

### బీసీ కేటగిరీ:

బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కేటగిరీలో 7 వార్డులు రిజర్వ్ చేయగా, వార్డు నెంబర్లు 46, 59, 21, 60, 30, 55, 53గా ఖరారయ్యాయి. ఇందులో బీసీ మహిళలకు 46, 60, 21 వార్డులు, బీసీ జనరల్‌కు 59, 30, 55, 53 వార్డులు కేటాయించినట్లు తెలిపారు.

### సాధారణ మహిళ కేటగిరీ:

సాధారణ మహిళలకు మొత్తం 16 వార్డులు రిజర్వ్ చేయగా, వార్డు నెంబర్లు 10,5,11 ,54,36, 7,22,4, 56,8,41 ,37,57,2,1,16 గా నిర్ణయించారు.

### అన్‌రిజర్వ్ కేటగిరీ:

అన్‌రిజర్వ్ కేటగిరీలో మొత్తం 14 వార్డులు ఉండగా, వార్డు నెంబర్లు 6, 14, 25, 29, 38, 39, 40, 42, 44, 45, 49, 50, 5, 58గా ఖరారైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, 2011 జనాభా ప్రాతిపదికన, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదికను అనుసరించి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వార్డులకు రిజర్వేషన్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. లాటరీ పద్ధతిలో ఖరారైన ఈ రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు నివేదించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాకు సీఎం వస్తున్నారు వడగండ్ల వాన వలన నష్టపోయిన జిల్లా రైతులకు నష్టపరిహారం ఇచ్చే వెళతారా

- ఆదుకుంటామని అన్నారు ఆదమరచి ఉన్నారు.
- మేడారం వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వడగండ్ల వాన వలన నష్టపోయిన రైతుల ఆవేదన వినండి.
- బీజేపి మంగపేట సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్





**చర్చ ములుగు జిల్లా బ్యూరో జనవరి 17:** ములుగు జిల్లా వ్యాప్తంగా 2025 రబి పంట సమయంలో కురిసిన వడగండ్ల వాన వల్ల జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటామని ఆదమరిచారు ఇంతవరకు ప్రభుత్వ సహాయం అందలేదు. వడగండ్ల వాన వలన నష్టపోయిన రైతులందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని స్థానిక మంత్రి సీతక్క హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు హామీ హామీగానే మిగిలింది తప్ప కార్యరూపం దాల్చలేదు. రైతులను ఆదుకోలేదు, మంగపేట మండల వ్యాప్తంగా రబి సమయంలో వరి మరియు మొక్క జొన్న పంట వేసిన రైతులందరూ పంట 90 శాతం నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకు పోయారు. అయితే సంబంధిత అధికారులు పంట నష్టపరిహార సర్వేలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని తెలిపారు. త్వరలోనే నష్టపరిహారం అందుతుందని అన్నారు. పంట నష్టపోయిన రైతులందరినీ ఆదుకుంటామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం నుండి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశామని పత్రికల్లో ఊదరగొట్టారు. కానీ నిజానికి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుండి ఇంతవరకు ఒక్క రూపాయి సహాయం కూడా అందలేదని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగపేట మండలంలోని మొట్లగూడంకు చెందిన యాలం నరసింహారావు అనే రైతు కౌలుకు తీసుకొని 18 ఎకరాలు సాగు చేసి రాళ్ల వర్షానికి పంట పూర్తిగా నష్టపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుని తనువు చాలించాడు. అయినా ఇంతవరకు ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఎలాంటి ఆదుకునే చర్యలు చేపట్టలేదు. మొట్లగూడెం
గ్రామస్తులు వారి కుటుంబంలో ఎవరికైనా ఒకరికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. కానీ ఇంతవరకు స్పందన లేదు కనీసం నష్టపరిహారం కూడా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేకపోయిందని బిజెపి మంగపేట మండల సోషల్ మీడియా ఇన్చార్జి ఎంబటి నవీన్ ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు.దేశానికి అన్నం పెట్టే రైతులను ఈ విధంగా సవతి తల్లి ప్రేమతో చూడడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే నష్టపరిహారం అందించి ఉండేవారు కానీ నెలలు గడుస్తున్న నష్టపరిహారం ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని ప్రభుత్వాన్ని ఆయన దుయ్యబట్టారు. రైతులందరూ అప్పులు చేసి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్నారని వారు కూడా మనసు వికలం చెందక ముందే ప్రభుత్వ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నామని బిజెపి నాయకులు ఎంబటి నవీన్ తెలిపారు. రైతుల ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తూ కాలయాపన చేస్తూ రాక్షస ఆనందం పొందుతుందా ? రైతులపై కనికరమే లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని? వనదేవతల వద్దకు వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మీకు మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సమ్మక్క సారలమ్మల సాక్షిగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సహాయం ఎప్పుడూ అందిస్తారో తెలిపే వెళ్లాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు. రైతుల పక్షాన గొంతు విప్పడానికి, ప్రశ్నించడానికి, ప్రజా పోరాటాలు చేయడానికి భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు.
రైతులకు నష్టం వాటిల్లితే రైతులను పెద్ద ఎత్తున కూడగట్టి ప్రజా పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని,
ఇకనైనా రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎంబటి నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మేడారం సమ్మక్క సారలమ్మల మహా జాతరకు ఉత్సవ కమిటీ పేరుతో

- రాష్ట్ర ప్రభుత్వం గిరిజనేతరులు లంబాడీ మహిళల ను డైరెక్టర్లగా నియమించడం సరైనది కాదని
- ఎంటనే గిరిజనేతరులను డైరెక్టర్లగా తీసేసి పూర్తిగా ఆదివాసి మహిళలను నియమించాలని
- మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య కోరారు



**చర్చ ములుగు జిల్లా బ్యూరో జనవరి 17: మంగపేట :**ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మల మహా జాతర ఆసియా ఖండంలోని అతిపెద్ద ఆదివాసీల మహా జాతర కు రాష్ట్ర ప్రభుత్వం వందల కోట్లు ఖర్చుపెట్టి ఆదివాసుల సంస్కృతి సంప్రదాయం ఆదివాసి మూలాలను మూడవ గొట్టు నుండి ఏడవ గొట్టు కు సంబంధించిన ఇంటి పేర్లతో దేవరలు వేల్పులు ఇలవేల్పులు డలుగుడ్డలు దేవర కర్రలు ఆదివాసి ల లిపి ఆదివాసీల జీవనవిధానం జీవన శైలి మొత్తం కోయ సమాజానికి సంబంధించిన మూలాలన్నీ మేడారం ప్రాంగణంలో అడుగు పెట్టగానే ఆదివాసీల సంస్కృతి సంప్రదాయం ఉట్టిపడేలాగా తీర్చిదిద్దిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవ కమిటీ వనితల పేరుతో మహిళలకే పెద్దపీట వేయాలనుకున్నప్పుడు మేడారం సమ్మక్క సారలమ్మల మహా జాతరకు ఉత్సవ కమిటీ ని పూర్తిగా ఆదివాసి మహిళల నే నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేనియెడల ఉత్సవ కమిటీ లో ఉన్న గిరిజనేతరులు లంబాడీ మహిళ డైరెక్టర్ లను అడ్డుకుంటాం రేపు మేడారం లో జరగబోయే సభను ఆదివాసి సంఘాల అన్ని కలిసి అడ్డుకుంటాం ధర్నాలు రాస్తారోకోలు చేస్తాం అని తెలుపుతూన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈసం యాదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, ఉపాధ్యక్షులు తోలేం నరసింహారావు, ఆక తిరుమల రావు, గొప్ప చంద్రకాంత్, పూనేం రాములు, చాద హరిబాబు, మన్యసీమ మంగపేట మండలం అధ్యక్షుడు తాటి నాగరాజు, మండల నాయకులు జబ్బ నరేష్, చీమల నాగభూషణం, కొమరం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి రోల్ మోడల్ జగపతిరావు..

**కాంగ్రెస్ కు అధికారం ఇవ్వండి..**
**కరీంనగర్ ను అత్యద్భుతంగా తీర్చిదిద్దుతాం..**
**గత బిఆర్ఎస్ పాలకులు**
**భ్రష్టు పట్టించారు..**
**అవినీతిలో గిన్నిస్**
**బుక్ రికార్డు సృష్టించారు..**
**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ**
**ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు..**
**వందలాది మంది కాంగ్రెస్ లో చేరిక..**
**వెలిచాల ఆధ్వర్యంలో రోజురోజుకు కాంగ్రెస్**
**బలోపేతం..**
**కార్యకర్తల కోలాహలం..**
**కళకళలాడుతున్న**
**వెలిచాల ప్రజాభవన్..**



**కరీంనగర్ :**కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలంతా పట్టం కట్టాలని తద్వారా కరీంనగర్ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే అత్యద్భు తంగా తీర్చిదిద్దుతామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గా ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్ పట్టణాన్ని గత బిఆర్ఎస్ పాలకులు భ్రష్టు పట్టించారని అవినీతిలో గిన్నిస్ బుక్ రికార్డు సృష్టించారని మండిపడ్డారు. కరీంనగర్ అభివృద్ధిలో మా తండ్రి జగపతిరావు రోల్ మోడల్ గా నిలిచారని పేర్కొన్నారు.
కొత్తపెల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో శనివారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వందలాదిమంది వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేకుర్తికు చెందిన టిఆర్ఎస్ నాయకుడు అస్తపురం మారుతి ఆధ్వ ర్యంలో 200 మంది నాయకులు కార్యకర్త కార్యకర్తలు రాజేంద్ర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. వారందరికీ రాజేందర్ రావు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వాని ంచారు. దీంతోపాటు 12వ డివిజన్ కు చెందిన తెల్ల రమేష్ ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్రావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలకుల వల్ల కరీంనగర్ అన్ని రంగాల్లో భ్రష్టు పట్టిందని అవినీతిలో కేరాఫ్ అడ్రస్ గా కరీంనగర్ ను నిలిపారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకి కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజల ంతా పట్టం కట్టాలని అభివృద్ధి అంటే ఎలా ఉండాలో చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావు కరీంనగర్ అభివృద్ధి దిక్సూచి అని వాడవాడలో ఎక్కడికి వెళ్లినా జగపతిరావు చేసిన అభివృద్ధిని ప్రజలంతా గుర్తు చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగప తిరావు కృషివల్లే ప్రతి అభివృద్ధి పని జరిగిందని రాజేంద్రరావు పేర్కొన్నారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 294 ఎమ్మెల్యేల్లో ఏ ఎమ్మెల్యే మా తండ్రి జగపతిరావు వలె అభివృద్ధి చేయలేదని అం దుకు తనయుడుగా తాను ఆనంద పడుతున్నానని పేర్కొ న్నారు. కరీంనగర్ లో బిజెపి బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్ప డుతున్నాయని ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఇరు పార్టీలు లోపాయికారిగా ఒప్పందం చేసుకున్నాయని మండిపడ్డారు. ప్రజ లంతా బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు గట్టి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.
కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయ కులు కార్యకర్తలను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని వార్డుల్లో కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని రాజేందర్ రావ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వ ర్యంలో రోజురోజుకు కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఊపం దుకు ఉన్నాయి. దీంతో వెలిచాల ప్రజాభవన్ కళకళలాడుతోంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

# కొత్తగూడెం కార్పొరేషన్ 60 డివిజన్ల సమావేశం

**- పాల్గొన్న డిసిసి అధ్యక్షులు తోట దేవి ప్రసన్న మరియు డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్**



**చర్చ, కొత్తగూడెం:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్తగూడెం కార్పొరేషన్ 60 డివిజన్ల సమావేశం శనివారం రోజు జరిగింది. సమావేశంలో ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న డిసిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో మైనార్టీలకు అవకాశం కల్పించాలని కోరారు. అందరూ మైనార్టీ నాయకులు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపు కోసం పనిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి కరీం పాషా సెక్రటరీ గౌస్ పాషా ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇబ్రహీం నియోజకవర్గ ప్రెసిడెంట్ గౌస్ మొయినుద్దీన్ కొత్తగూడెం టౌన్ మైనార్టీ అధ్యక్షులు ఎండిఖాజా బక్ష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దావూద్, ఉపాధ్యక్షులు అక్బర్ భాయ్ ప్రధాన కార్యదర్శి ఖమర్ ఖాదర్ పాల్వంచ మైనార్టీ మండల అధ్యక్షుడు కాజామియా సీనియర్ మైనార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు అప్సర్ ఖాన్ రహమాన్ ఖలీల్, చుంచుపల్లి వార్డు మెంబర్ ఆఫ్రిన్, 13వ డివిజన్ షబానా, మైనార్టీ యువజన నాయకులు నయీమ్ అల్లాబక్ష క్రిస్టియన్ మైనార్టీ నాయకులు సంపత్ విల్సన్ కన్ను తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఓటర్ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- నా భారత్ – నా ఓటు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**చర్చ బెల్లంపల్లి :** ఈ నెల 25వ తేదీన 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో ఓటరు దినోత్సవ వేడుకలను అన్ని శాఖల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 16వ జాతీయ ఓటరు దినోత్సవంలో "నా భారత్ – నా ఓటు" అనే నినాదంతో అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వివిధ రకాల కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ఓటరు దినోత్సవ సంబంధిత పోస్టర్లు, బ్యానర్లు, ప్రసార మాధ్యమాలు, ప్రచార కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికలలో తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటరు దినోత్సవ నినాదాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్లను ఓటు వేసేలా ప్రోత్సహిస్తూ వారిని స్ఫూర్తిదాయంగా చూపించడం జరుగుతుందని, బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే, పంచాయతీరాజ్ ఇతర శాఖల సమన్వయంతో, కార్పొరేట్ సంస్థలు, సొసైటీల ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాసం, వెబినార్, సెమినార్ల ద్వారా ప్రజలందరికీ తెలిసేలా ఓటు ఆవశ్యకతను వివరించడం జరుగుతుందని తెలిపారు. నూతనంగా నమోదు కాబడిన ఓటర్లను గుర్తించి వారికి ఓటరు గుర్తింపు కార్డులను అందించడం జరుగుతుందని, ప్రాంతీయ భాషలో ఈ.వి.ఎం., వి.వి. ప్యాట్, పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, హెల్ప్ లైన్ యాప్, ఓటు విలువ తదితర అంశాలపై ప్రజలకు అర్థమయ్యే రీతిలో వీడియోలు రూపొందించి ప్రదర్శించడం జరుగుతుందని, దినపత్రికలు, ఛానళ్ళు, హోర్డింగుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ఓటరు ప్రతిజ్ఞ వాట్సాప్ గ్రూపుల ద్వారా అందరికీ చేరే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న జాతీయ ఓటరు దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అందరు కలిసి రావాలని ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

# జిల్లాలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల ఖరారు జిల్లా ఎన్నికల అధికారి కుమార్ దీపక్





**చర్చ బెల్లంపల్లి :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లాలోని మున్సిపల్ వార్డుల వారీగా రిజర్వేషన్ కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 60 డివిజన్లు, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో 34 వార్డులు, చెన్నూర్ మున్సిపల్ పరిధిలో 18 వార్డులు, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో 22 వార్డులు, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 15 వార్డులకు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, జనరల్ మహిళ, జనరల్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లుల కోసం ఖర్చు చేసే డబ్బులు ప్రజలు పిల్లల విద్యకు ఖర్చు చేయాలి

- ప్రజా బాటలో డివిజన్ ఎకౌంట్స్ ఆఫీసర్ రమేష్



**చర్చ బెల్లంపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీల్లో భాగంగా గృహ జ్యోతి పథకాన్ని అమలుపరుస్తూ పేద ప్రజల నివాసాల్లో వెలుగును నింపిందని బెల్లంపల్లి డివిజన్ విద్యుత్ శాఖ అకౌంట్స్ ఆఫీసర్ పర్స రమేష్ అన్నారు. ప్రజా పాలన ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా శనివారం బెల్లంపల్లి పట్టణం లోని రడగంభాల బస్తీ, బెల్లంపల్లి బస్తీల్లో సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సీ ఎం బట్టి విక్రమార్క ఇచ్చిన సందేశాన్ని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. రాష్ట్రంలోని ప్రజలకు ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం గృహ జ్యోతి పథకాన్ని అమలుపరుస్తుందని ఆయన తెలిపారు. గృహ జ్యోతి పథకాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ నరేష్ ఫోర్ మెన్ లైన్ ఇన్స్పెక్టర్ బండి శ్రీనివాస్ లైన్ మెన్ తిరుపతి,విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

## హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా



**చర్చ, సత్తుపల్లి:** కార్మికుల హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు అన్నారు. కల్లూరు లోని మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలో వేము రాంబాబు మాట్లాడుతూ కార్మికులు హక్కులు సంక్షేమం కోసం కమ్యూనిస్టులేనని పేర్కొన్నారు నిరంతరం వారి వెంట ఉంటూ వారికి వేతనాలు సంక్షేమం కోసం జీవోలు పెరుగుదల బీమా తదితర సంక్షేమాల కోసం పోరాటం చేసేది ఎర్రజెండా అని వివరించారు శ్రమకు తగిన వేతనం లభించేలా దసల వారి ఆందోళనలకు కమ్యూనిస్టు పార్టీలు సిద్ధమవు తున్నాయని అనేక పోరాటాలు చేస్తున్నాయని వారు అన్నారు పలు రంగాలలో పనిచేస్తున్న వారందరికీ అండగా ఉంటున్నది సిపిఐ, ఏఐటీయూసీ అని అన్నారు. ఆదివారం జరిగే సిపిఐ వందేళ్ళ ముగింపు సభను కార్మికులు కర్షకులు జయప్రదం చేయాలని కోరారు .ఈ కార్య కమంలో శనివారం జరిగిన ఈ సమావేశంలో మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు పలు రంగాలలో పనిచేస్తున్న పాఠశాల స్వీపర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సి పాలి టీ కార్మికులు, ఓడల కృష్ణమూర్తి, వజేర్మియా , పాగా సత్యవతి, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**చర్చ :-బ్యూరో కరీంనగర్ :** కరీంనగర్ నగరంలోని 42వ డివిజన్ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గండ్ర రఘునాథరావు శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ .ఈ కార్యక్రమం ఎమ్మెల్యే గంగుల నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట. బిఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు వంగపల్లి రాజేందర్ రావు , బోనాల శ్రీకాంత్, గందే మహేష్, దిండిగాల మహేష్, ఎడ్ల అశోక్, వాల రమణారావు, నాంపల్లి శ్రీనివాస్, నాయకులు సుంకిశాల సంపత్ రావు, జువ్వాడి రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన హెచ్ఎం దయాకర్





**చర్చ :వైరా :** స్థానిక మండల పరిధిలోని పాలడుగు మండల పరిషత్ పాఠశాల హెచ్ఎం కారుమంచి దయాకర్ వారి తండ్రి కారుమంచి ఆదాం 15 వ జ్ఞాపకార్థం మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం తో పాటు వారి సోదరులు సుమారు 75 మంది వృద్ధ,ఒంటరి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా చిన్నతనంలో మా తండ్రి మా కోసం ఎంతో కష్టపడి మమ్ములను ప్రయోజకులు చేశారని, మా కోసం ఎన్నో బాధలు భరించారని ఆయన చేసిన కష్టంతోనే మేము ప్రయోజకులమయ్యామని తెలిపారు. ఆయన చూపిన బాటలోనే మేము నడుస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ తండ్రులకు తగిన గౌరవం ఇవ్వాలని కోరారు. అనంతరం ప్రతి ఒక్కరికి విందు ఏర్పాటు చేసి తండ్రి ప్రేమను చాటారు. ఈ కార్యక్రమంలో కుమారులు కారుమంచి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి సి ఎస్ ఆర్ సహకారం అందించాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**చర్చ, భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సిఎస్ఆర్ బృంద సభ్యులు గురువారం జిల్లాలోని పలు పాఠశాలలు మరియు భవిత కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాల్వంచ మండలంలోని భవిత కేంద్రం మరియు కోయ గట్టు పాఠశాలలను పరిశీలించారు. కోయ గట్టు పాఠశాల వద్ద కౌజు పిట్టల పెంపకం ద్వారా ఒక సాధారణ వ్యక్తికి వచ్చే ఆదాయం, ఉపాధి అవకాశాలపై జిల్లా కలెక్టర్ సి ఎస్ ఆర్ బృంద సభ్యులకు వివరించారు.

అనంతరం బూర్గంపాడు మండలంలోని చెరువు సింగారం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి సి ఎస్ ఆర్ నిధుల ద్వారా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ బృంద సభ్యులను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి సి ఎస్ ఆర్ సంస్థల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ పర్యటనలో సి ఎస్ ఆర్ బృంద సభ్యులు కోటా లక్ష్మీనరసింహ, రఘు, సుమంత్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఎస్ కే. సైదులు, ఎన్ సతీష్ కుమార్, పాల్వంచ మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో భారీ చేరికలు..

- మేయర్ పీఠం కైవసం చేసుకుంటాం..
- కరీంనగర్ ప్రజల చూపు..
- కాంగ్రెస్ వైపు.
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు..
- కాంగ్రెస్లో మాజీ కార్పొరేటర్ సుదగొని మాధవి కృష్ణ గౌడ్ చేరిక..



**కరీంనగర్ :** కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీలో రోజురోజుకు భారీగా చేరికలు సాగుతున్నాయని కరీంనగర్ ప్రజల చూపు కాంగ్రెస్ వైపే ఉన్నదని మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో 19 వ డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ సుధ గోని మాధవి కృష్ణ గౌడ్ కాంగ్రెస్ లో చేరారు. వారికి రాజేందర్ రావ్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ ఈరోజు పెద్ద ఎత్తిన వెలిచాల ప్రజా కార్యాలయంలో దాదాపు 500 మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారని కరీంనగర్ కార్పొరేషన్ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని భీమా వ్యక్తం చేశారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. వార్డుల్లో పర్యటించిన సందర్భంగా ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తున్నదని కాంగ్రెస్ వైపు ప్రజలంతా చూస్తున్నారని డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్లో చేరికలు చూసి బీఆర్ఎస్ బిజెపి నేతలకు చెమటలు పడుతున్నాయని దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని మండిపడ్డారు. టిఆర్ఎస్ బిజెపి నేతల అవినీతి వారికి శాపంగా మారిందని దీంతో కాంగ్రెస్ పార్టీకి లాబిస్తున్నదని కార్పొరేషన్ ఎన్నికల్లో విజయానికి మార్గం సుగమైయిందని రాజేందర్రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కార్పొరేటర్ సుధగోని మాధవి, కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. రాజేందర్ అన్న నేతృత్వంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. టిఆర్ఎస్ బిజెపిని చిత్తూ చిత్తుగా ఓడిస్తామని పేర్కొన్నారు.


## కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధిపై ప్రశ్నలు ప్రజల్లో ఆందోళన



**చర్చ,కొత్తగూడెం టౌన్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితిపై ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్లో మౌలిక సదుపాయాల కొరత, శుభ్రత లోపం, భద్రతా ఏర్పాట్ల లేమి స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బస్టాండ్ ప్రాంగణంలో చెత్త నిర్వహణ సరిగా లేకపోవడం, భోజన వ్యర్థాలు అక్కడికక్కడే ఉండిపోవడం, నీటి ట్యాంకుల లీకేజీలపై పర్యవేక్షణ లేకపోవడం వంటి అంశాలు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని వారు చెబుతున్నారు. అలాగే సీసీ కెమెరాలు, వీధి దీపాలు, తాగునీటి సదుపాయం వంటి ప్రాథమిక అవసరాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల మధ్య పాత భవనానికి కేవలం రంగులు వేసి మెరుగులు దిద్దుతున్నారని, కానీ భవనం భద్రత, మౌలిక వసతులపై దృష్టి పెట్టడం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. శిథిలావస్థకు చేరుకుంటున్న భవనాన్ని మరమ్మత్తులకే పరిమితం చేయకుండా, నూతన బస్టాండ్ నిర్మాణంపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని వారు సూచిస్తున్నారు. గతంలో సింగరేణి సంస్థ నుంచి నిధులు మంజూరైనట్లు, అలాగే వివిధ ప్రభుత్వాల కాలంలో ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి కోట్ల రూపాయల మేర నిధులు మంజూరైనట్లు వార్త కథనాలు వచ్చినప్పటికీ, అవి పూర్తిస్థాయిలో వినియోగించబడాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కూడా నిధుల మంజూరు జరిగినట్లు సమాచారం ఉన్నప్పటికీ, భవన నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభం కాలేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

బస్టాండ్ నుంచి గణనీయమైన ఆదాయం వస్తున్నప్పటికీ, ఆ ఆదాయం అభివృద్ధికి వినియోగించడంలో జాప్యం జరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ నిర్లక్ష్యం ఆర్టీసీ యాజమాన్యానిదా? లేక ప్రభుత్వ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాల లోపమా? అన్న అంశంపై స్పష్టత రావాలని ప్రజలు కోరుతున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితిని పరిశీలించి, ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరిచేలా చర్యలు చేపట్టాలని, తాత్కాలిక మరమ్మత్తులకు పరిమితం కాకుండా నూతన బస్టాండ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

## లాటరీ పద్ధతిలో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు



**చర్చ,గోదావరిఖని:** లాటరీ పద్ధతి ద్వారా జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా రిజర్వేషన్ వార్డులు ఖరారు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు మున్సిపల్ వార్డు ,డివిజన్ రిజర్వేషన్ ఖరారు చేసే ప్రక్రియను శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆద్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ వార్డు, డివిజన్ లను రిజర్వేషన్ వారీగా కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా లాటరీ పద్ధతి ద్వారా పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 124 వార్డులలో 50 శాతం మహిళలకు కేటాయిస్తున్నట్లు, వీటిని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డ్రా పద్ధతిలో ఖరారు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల వార్డు సంఖ్య లో మార్పులు లేకపోవడంతో గత ఎన్నికల మాదిరిగానే ఎస్సి, ఎస్టీ, బీసీ లకు సీట్లను రిజర్వు చేశామని , రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య 50 నుంచి 60 కు పెరగడంతో ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సి, ఎస్టీ, బీసి సీట్లను బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా కేటాయింపులు చేపట్టామని అన్నారు. పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీల పరిధిలో రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్ వార్డుల కేటాయింపు ఉంటుందని, రామగుండం పరిధిలో వార్డుల సంఖ్య పెరిగిన ందున రిజర్వేషన్ సీట్లు పునరావృతం అయ్యే అవకాశం ఉండ వచ్చని అన్నారు. ఎస్సీలకు రామగుండం లో 13, పెద్దపల్లిలో 4, మంథని లో 2, సుల్తానాబాద్ లో 2 , ఎస్టీ లకు రామగుండం లో 1, పెద్దపల్లిలో 1, మంథని లో 1, సుల్తానాబాద్ లో 1, బీసీలకు రామగుండం లో 16, పెద్దపల్లిలో 13, మంథని లో 3, సుల్తానాబాద్ లో 4 స్థానాలు రిజర్వ్ అయ్యాయని అన్నారు. అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మున్సిపాలిటీలలో వార్డుల వారిగా కేటాయించిన రిజర్వేషన్ వివరాలను తెలుపుతూ లక్కీ డ్రా ద్వారా మహిళలకు వార్డుల కేటాయింపు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజ , మున్సిపల్ కమిషనర్లు,వెంకటేష్, రమేష్, మనోహర్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గా జనరల్ మహిళ రిజర్వుడ్ 28,830. ఓటర్లకు 23 వార్డుల రిజర్వేషన్ ఖరారు







**చర్చ, సత్తుపల్లి:** రానున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ,వార్డుల రిజర్వేషన్లను శనివారం వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శ్రీజ లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో 28,830.మంది ఓటర్ల గాను 23 వార్డులుగా విభజించారు. 23 వార్డులకు గాను రిజర్వేషన్లు ఎస్టీ 1, ఎస్సీలు 3, బీసీలు 7, జనరల్ 12,గాను ఖరారు చేశారు, మున్సిపాలిటీలో వార్డులు వారీగా 1.వ వార్డు జనరల్,2.వ వార్డు జనరల్ మహిళ 3. వ వార్డు జనరల్ మహిళ 4.వ వార్డు బీసీ జనరల్,5. వ వార్డు బీసీ జనరల్ 6. వ వార్డు జనరల్ మహిళ 7.వ వార్డు జనరల్ మహిళ 8.వ వార్డు జనరల్ 9 వ వార్డు ఎస్టీ జనరల్,10.వ వార్డు ఎస్సీ జనరల్, 11.వ వార్డు జనరల్,12 వ వార్డు ఎస్సీ మహిళ, 13.వ వార్డు బీసీ మహిళ,14.వ వార్డు జనరల్,15.వ వార్డు బీసీ జనరల్,16.వ వార్డు ఎస్సీ జనరల్, 17.వ వార్డు జనరల్ మహిళ,18.వ వార్డు జనరల్ మహిళ,19.వ వార్డు జనరల్ మహిళ,20.వ వార్డు బీసీ జనరల్,21.వ వార్డు జనరల్ 22.వ వార్డు బీసీమహిళ,23.వవార్డు బీసీ మహిళ లుగా రిజర్వేషన్లు ఖరారు చేశారు...

ఆదివారం,
జనవరి 18, 2026
నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక




# భారీ శబ్దంతో పేలిన వాషింగ్ మెషిన్ హైదరాబాద్‌లో కలకలం



**హైదరాబాద్, జనవరి 17:** నగరంలో మరోసారి వాషింగ్ మెషిన్ పేలుడ ఘటన కలకలం రేపుతోంది. ఇటీవల.. అమీర్‌పేటలోని ఓ ఇంట్లో వాషింగ్ మెషిన్ పేలిన ఘటన మరువక ముందే కృష్ణానగర్‌లో అలాంటి ఘటనే చోటు చేసుకుంది. మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోఅబశ్రీశ్రీని ఓ ఇంట్లో రన్నింగ్‌లో ఉన్న వాషింగ్ మెషిన్ ఒక్కసారిగా పేలింది. బట్టలు ఉతకేందుకు.. మెషిన్ ఆన్ చేసి ఉంచగా.. అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. రన్నింగ్‌లో ఉండగానే భారీ శబ్దంతో పేలిపోయింది. పేలుడు ధాటికి ఆ వాషింగ్ మిషన్ ముక్కలు ముక్కలైంది. అయితే.. ఘటనా సమయంలో వాషింగ్ మెషిన్ దగ్గర ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. పేలుడు ప్రభావంతో ఇంట్లోని వస్తువులు దెబ్బతిన్నాయి. ఒక్కసారిగా వాషింగ్ మెషిన్ పేలడంతో ఇంట్లోని వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కాగా.. ఇటీవల కాలంలో ఇలాంటి ఘటనలు హైదరాబాద్‌లో తరుచుగా చోటు చేసుకున్న విషయం తెలిసిందే. గత నవంబర్‌లోనూ అమీర్‌పేట్‌లోని ఒక ఇంటి బాల్కనీలో వాషింగ్ మెషిన్ రన్నింగ్‌లో ఉండగా భారీ శబ్దంతో పేలి తునాతునకలైంది. ఆ ఘటనలోనూ ఎవరూ మెషిన్ దగ్గర లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. అలాగే.. డిసెంబర్ 2025లో ఎస్ఆర్ నగర్ పరిధిలో వాషింగ్ మెషిన్ పేలిన ఘటనలో కంపెనీపై కేసు నమోదైంది. ఇలా తరచుగా వాషింగ్ మెషిన్‌లు పేలుతుండటంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్న పరిస్థితి.

# హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ షోలో అపశృతి



**హైదరాబాద్, జనవరి17 :** హైదరాబాద్ నగర శివారులో నిర్వహిస్తున్న హాట్ ఎయిర్ బెలూన్ షోలో అపశృతి చోటుచేసుకుంది. సాంకేతిక సమస్య కారణంగా రెండు హాట్ ఎయిర్ బెలూన్‌లు ఇబ్రహీంబాద్ చెరువు -- మంచిర్యాల దేవాలయం సమీపంలో అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. అయితే.. బెలూన్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. బెలూన్‌లో ఉన్న ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడ్డారు. ఘటనకు కారణమిదే..ఈ ఘటన శుక్రవారం.. గోల్కొండ నుంచి గండిపేట్ వైపు ప్రయాణిస్తున్న సమయంలో చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. హాట్ ఎయిర్ బెలూన్‌లో అవసరమైన స్థాయిలో గాలి లేకపోవడంతో, నియంత్రణ కోల్పోయే పరిస్థితి తలెత్తింది. దీంతో పైలట్ వెంటనే పరిస్థితిని అంచనావేసి చెరువు పక్కన అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు బెలూన్ విషయాన్ని గమనించి అధికారులకు సమాచారమిచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే నిర్వాహకులు, సిబ్బంది అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తప్పిన ప్రాణాపాయం. హాట్ ఎయిర్ బెలూన్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించడంతో బెలూన్ సురక్షితంగా దిగింది. ప్రయాణికులను ఒక్కొక్కరుగా బయటకు తీసుకురావడంతో ఎలాంటి ప్రాణనష్టమూ జరగలేదు. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో హాట్ ఎయిర్ బెలూన్ షోలో జరిగిన ఈ అపశృతి క్షణకాలం ఉత్కంఠకు గురిచేసినా.. సిబ్బంది అప్రమత్తతతో పెను ప్రమాదం తప్పింది. ఇబ్రహీంబాద్ చెరువు సమీపంలో ల్యాండ్ అయిన రెండు బెలూన్లలో ఉన్నవారంతా సురక్షితంగా బయటపడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# ఐద్వా జాతీయ మహాసభలకు ఊరుకో బండి ఇంటికో మహిళా తరలిరావాలి




**రామగిరి:** ఈ నెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల ప్రారంభ రోజు 25వ తేదీన నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. శఅబశ్రీశ్రీనివారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. యువతీ--యువకులు దేశ భవిష్యత్‌కు బాధ్యత వఅబశ్రీశ్రీహించాల్సి ఉన్నదని, వారికి సరైన మార్గదర్శనం కోసం మహిళా సంఘం వివిధ ఉద్యమాలు, పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. విద్యపై దృష్టి పెట్టాలని, మత్తు పదార్థాలు-- మద్యపానం వంటి చెడు అలవాట్లను విడనాడాలని యువతకు ఆమె పిలుపునిచ్చారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక వ్యాధులే కారణమని, ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 33 శాతం మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందని, వెంటనే చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆమె అన్నారు. తెలంగాణలో ఐద్వా జాతీయ మహాసభలు జరగడం ఇదే మొదటిసారి అని, దేశ వ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, అధ్యక్షురాలు పోలిపోయిన వరలక్ష్మి, రాష్ట్ర సభ్యురాలు కొండ అనురాధ, జిల్లా ఉపాధ్యక్షురాలు జిట్టా సరోజ, తుమ్మల పద్మ పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ కాంగ్రెస్‌కు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాజీనామా



**మంచిర్యాల :** మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీలో ఒంటెద్దు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలు, నియంత పరిపాలన తీవ్రంగా కలిచి వేసిందని పేర్కొంటూ కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. త్వరలో తాను అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు రాజిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను లేఖ ద్వారా వివరించారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, చెన్నూర్ మేనిఫెస్టోకు ఆకర్షితుడినై గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ , స్థానిక శాసన సభ్యుడు గడ్డం వివేక్ విజయానికి విశేష కృషి చేశానని తెలిపారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీలో ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని ఆరోపించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ హామీలపై ప్రజల్లో తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు.

# లక్కీ డ్రాల పేరుతో సోషల్ మీడియాలో మోసాలు




**హైదరాబాద్, జనవరి17:** సోషల్ మీడియాలో లక్కీ డ్రాల పేరుతో జరుగుతున్న మోసాలపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. కార్లు, బైకులు, ప్లాట్లు, డీజేలు ఇస్తామంటూ ఆకర్షణీయ ప్రకటనలతో అమాయకులను మోసం చేస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు సీపీ సజ్జనార్. ఫేక్ లక్కీ డ్రాలు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా లక్కీ డ్రాల పేరుతో భారీగా మోసాలు జరుగుతున్నాయని గుర్తించామని అన్నారు. 'కేవలం రూ.99తో కారు గెలుచుకోండి. లక్కీ డ్రాలో బైక్, ప్లాట్, ఖరీదైన బహుమతులు' అంటూ ప్రచారం చేస్తూ ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. ఈ స్కామ్‌లలో ముఖ్యంగా యువత, మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా నష్టపోతున్నారని సజ్జనార్ పేర్కొన్నారు. కొత్త మోసాలు. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్లపై కఠిన చర్యలు తీసుకోవడంతో కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కొత్త వేషాల్లో లక్కీ డ్రా స్కామ్‌లకు తెరలేపారని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌ల మాదిరిగానే వీటి ద్వారా కూడా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసి, చివరికి ఎలాంటి బహుమతులు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో సీపీ సజ్జనార్ కఠినంగా స్పందించారు. సెలబ్రిటీలు, సోషల్ మీడియా స్టార్లయినా సరే ఎవరికీ మినహాయింపు లేదని స్పష్టం చేశారు. పాపులారిటీని అడ్డం పెట్టుకుని ప్రజలను దోచుకుంటే కఠిన చర్యలు తప్పవని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. చట్టపరమైన చర్యలు తప్పవు. లక్కీ డ్రాల పేరుతో మోసాలకు పాల్పడే వారిపై ప్రైజ్ చిట్స్ అండ్ మనీ సర్క్యులేషన్ స్కీమ్స్(బ్యానింగ్) యాక్ట్ -- 1978 కింద కేసులు నమోదు చేస్తామని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. అవసరమైతే ఐటీ యాక్ట్, చీటింగ్ కేసులు, క్రిమినల్ చట్టం కింద సెక్షన్లు విధించే అవకాశం ఉందని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజలకు సూచనలు. ప్రజలు లక్కీ డ్రాల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఆకర్షణీయ ప్రకటనలను నమ్మకండని.. ముందుగా డబ్బులు అడిగే లక్కీ డ్రాలు మోసమేనని, కార్లు, బైకులు, ప్లాట్లు ఇస్తామంటూ చేసే ఆఫర్లను నిర్ధారించుకోకుండా నమ్మొద్దని సూచించారు. అనుమానాస్పద ఖాతాలు, పోస్టులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచార మివ్వాలని సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. లక్కీ డ్రా స్కామ్‌లకు గురైన వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సైబర్ క్రైమ్ విభాగంలో అధికారిక హెల్ప్‌లైన్స్ ద్వారా ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# నల్లగొండను స్మార్ట్ సిటీ చేయడమే లక్ష్యం



**నల్లగొండ :** నల్లగొండ పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన నల్లగొండ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అన్నేశ్వర గుట్ట వద్ద అమృత్-2 పథకం కింద రూ.1.45 కోట్ల వ్యయంతో నిర్మించిన 1,100 కిలో లీటర్ల తాగునీటి ట్యాంకును ప్రారంభించారు. మూడు కోట్ల 14 లక్షల 60 వేల వ్యయంతో వల్లభరావు చెరువు సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. లెప్రసీ కాలనీలో రూ.3 కోట్లతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. లతీఫ్ సాబ్ గుట్ట సమీపంలో రూ.50 లక్షలతో టి ఏ టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో నిర్మించిన ఎస్ ఈ-2 యూనిట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. రూ.68.83 లక్షల వ్యయంతో సుందరీకరించనున్న మోతికుంట పనులకు శంకుస్థాపన చేశారు. నూతనంగా ప్రారంభించిన ఎస్ఈ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ.. సమస్యలు లేని పట్టణంగా నల్లగొండను తీర్చిదిద్దుతానన్నారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో నల్లగొండ మున్సిపాలిటీని మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు చేస్తూ బిల్లు పాస్ చేయడం జరిగిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మేలో జరగనున్న మేయర్ ఎన్నికల్లో నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి మేయర్ రానున్నారని ఆయన వెల్లడించారు. నల్లగొండ పట్టణంలో రూ.272 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నీటి సరఫరా పథకాలను చేపట్టడం జరిగిందని, రూ.53 కోట్లతో టి యుఎఫ్ ఐడిసి ద్వారా రోడ్లు, మురికి కాలువల నిర్మాణం పనులు జరుగు తున్నాయని, మరో రూ.109 కోట్లతో సి సి రోడ్లు, రూ.9 కోట్లతో పట్టణం నలువైపులా సబ్ స్టేషన్లను చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా శనివారం రెండు సబ్ స్టేషన్లు ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే రూ.900 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు పనులు చేపట్టనున్నామని, మార్చిలోపు లతీఫ్ సాబ్ గుట్ట పనులను పూర్తి చేస్తామని, బ్రహ్మంగారి గుట్ట వద్ద అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, ఎవరు ఊహించని రీతిలో నిధులను తీసుకువచ్చి నల్లఅబశ్రీశ్రీగొండఅబశ్రీశ్రీను అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్‌లో నల్లగొండను స్మార్ట్ సిటీగా చేయాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.27 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులు సైతం పూర్తి చేయడం జరిగిందన్నారు. రూ.60 వేల కోట్లతో రాష్ట్ర రహదారుల అభివృద్ధిరాష్ట్రంలో రహదారుల అభివృద్ధిలో భాగంగా రూ.60 వేల కోట్లతో రహదారుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, రూ.20 వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల ప్రణాళిక నడుస్తున్నదని, మన్ననూరు- శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ వంటి వాటిని చేపట్టడం జరిగిందని మంత్రి వెల్లడించారు. లెప్రసి కాలనీ వద్ద ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి కాంపౌండ్ వాల్ మంజూరు చేశారు. మోతికుంట అంగన్ వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి భవనానికి కలర్లు, ఫ్యాన్, బొమ్మలు మంజూరు చేశారు. ఈ కార్యమాల్లో జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, స్థానిక సంస్థల అదనపు ఇన్‌చార్జి కలెక్టర్, ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి, ట్రాన్స్ కో చీఫ్ ఇంజినీర్ బాలస్వామి, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ప్రజారోగ్య పర్యవేక్షక ఇంజినీర్ వెంకటేశ్వర్లు, ట్రాన్స్ కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేశ్, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, డిసిసిబి మాజీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే



**హైదరాబాద్, జనవరి 17:** రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుందని.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా తాము సిద్ధంగా ఉన్నామని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు( పేర్కొన్నారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు చేసిన కృషిని ఆయన అభినందిం చారు. దాదాపు 5 వేల సర్పంచ్ స్థానాలకు పోటీ చేశామని.. గతంలో కంటే బీజేపీ సర్పంచ్‌ల సంఖ్య పెరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ బలోపేతమైందని.. ఇందుకు ఈ ఫలితాలే నిదర్శనమని చెప్పారు. బీఆర్ఎస్ ముక్కలవడం ఖాయం. బీఆర్ఎస్ పార్టీ త్వరలో ముక్కలవుతుందని, ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ బీజేపీ చీఫ్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లడం, సభలు నిర్వహించడం తప్ప ఏమీ చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 40 శాతం కమిషన్‌గా మారిపోయిందని, పారిశ్రామికవేత్తలను బెదిరిస్తుందని ఆరోపణలు చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు పెద్దఎత్తున నిధులు అందిస్తోందని.. వాటితోనే అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాజెక్టులకు, విద్యాలయాలకు భూమి కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. అబద్ధాలు ప్రచారం. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ఏమీ చేయలేదని రాంచందర్ రావు విమర్శించారు. గ్రామాల్లో అభివృద్ధికి ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేంద్ర నిధులతోనే చేయవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర పథకాలపై అబద్ధాలు ప్రచారం చేస్తోందని.. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ఆరోపించారు. మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, పట్టణాల్లో కేంద్ర పథకాలను తీసుకెళ్లాలని సూచించారు. ఇటీవల త్రివేంద్రం ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేశామని.. కేరళలో కార్యకర్తలపై దాడులు జరిగినా పట్టువదలకుండా పనిచేశామని, ముంబై కార్పొరేషన్‌లోనూ గెలిచామని గుర్తుచేశారు. బీఎంసీ ఎన్నికల్లో 29 మున్సిపాలిటీల్లో 25 స్థానాల్లో బీజేపీ గెలిచిందని పేర్కొన్నారు.

# ఆదివాసీలపై పోలంపల్లి సర్పంచ్ అరాచకం



**కారేపల్లి, జనవరి 17 :** ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండలం పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఇటీవల కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన సర్పంచ్ దారావత్ హేమలత, ఆమె భర్త, మిషన్ భగీరథ ఏఈ ధరావత్ బాలాజీతోపాటు మరికొంత మంది కలిసి ఆదివాసి గిరిజనులపై అరాచకాలకు పాల్పడుతున్నారని పోలంపల్లి నాగయ్య గుంపునకు చెందిన ఆదివాసి గిరిజనులు శనివారం కారేపల్లి పోలీసులను ఆశ్రయించారు. అనంతరం స్థానిక కొమరం భీమ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివాసి పోరాట హక్కుల సమితి ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్తీ రాంప్రసాద్, తుడుం దెబ్బ జిల్లా నాయకుడు పూనెం శివరాములు మాట్లాడారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోలంపల్లి గ్రామ పంచాయతీలో ఆదివాసి గిరిజన బిడ్డ పూనెం హిమబిందు స్వతంత్ర అభ్యర్థిగా సర్పంచ్ గా పోటీ చేసి ఓడిపోవడం జరిగిందన్నారు. అయితే ఆదివాసి కోయ కుటుంబానికి చెందిన హిమబిందు ఎన్నికల్లో పోటీ చేయడాన్ని జీర్ణించుకోలేక గెలుపొందిన బంజారా కులానికి చెందిన సర్పంచ్ హేమలత, అతని భర్త బాలాజీతో పాటు ఇంకొంత మంది కలిసి కోయ కులస్తుల మధ్య గొడవలు సృష్టిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇంకోసారి కోయ కులస్తులు ఎన్నికల్లో పోటీ చేస్తే చంపుతామని పరోక్షంగా బెదిరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అండదండలతో అమాయక ఆదివాసీ గిరిజనులను అక్రమ కేసుల్లో ఇరికిస్తు న్నారన్నారు. వారి అరాచకాలకు పోలీసులు సైతం సహకరిస్తున్నట్లు తెలిపారు. పోలీసులు కనీసం విచారణ చేపట్టకుండానే కేసులు నమోదు చేస్తున్నారన్నారు. ఆదివాసీ గిరిజనులపై కాంగ్రెస్ సర్పంచ్, ఆమె భర్త, అనుచరులు చేస్తున్న అరాచకాలను అరికట్టి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కానునట్టు వెల్లడించారు. ఈ విషయమై ఆదివాసి జిల్లా రాష్ట్ర సంఘం నాయ కులతో కూడా చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెండెకట్ల యాకయ్య దొర, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివాసీ జేఏసీ చైర్మన్ తాటి రామారావు, మండలం తుడుం దెబ్బ అధ్యక్షుడు వట్టం నాగేశ్వరరావు, ఆదివాసి జేఏసీ జిల్లా జనరల్ సెక్రటరీ ఈసాల రాంబాబు,జిల్లా నాయకులు ఎట్టి సత్యనారాయణ,జబ్బ శివరాం,కోరస సంజీవ్ పాల్గొన్నారు.

# అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులు అన్యాయం




**సికింద్రాబాద్ :** మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు కోసం శనివారం ఉదయం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి శాంతి ర్యాలీకి మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ఉదయం నుండే పెద్ద సంఖ్యలో మోహరించి అక్రమ అరెస్టులు చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ యువనేత తలసాని సాయి కిరణ్ యాదవ్ నల్ల దుస్తులు ధరించి నల్ల బెలూన్లతో సికింద్రాబాద్ బచావ్ నినాదాలతో నిరసన తెలుపుతూ ఎంజీ రోడ్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్దకు వెళుతుండగా పోలీసులు అరెస్ట్ చేసి గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తామన్నా అక్రమంగా అరెస్టులు చేసి 144 సెక్షన్, కర్ఫ్యూ అమలులో ఉందా అన్నట్లు వేలాదిమంది పోలీసులు వచ్చి ర్యాలీని అడ్డుకోవడాన్నితీవ్రంగా ఖండించారు. జంట నగరాలు అంటేనే హైదరాబాద్, సికింద్రాబాద్‌లు అని గుర్తింపు ఉందని, అలాంటి సికింద్రాబాద్ చరిత్ర, అస్తిత్వం లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని అన్నారు. తమ అస్తిత్వం కోసం పోరాడుతుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు. ఈ నెల 5వ తేదీన ర్యాలీకి అనుమతి కోరితే ఉద్దేశ పూర్వకంగా శుక్రవారం రాత్రి అనుమతిని రిజెక్ట్ చేశారని చెప్పారు. ర్యాలీకి అనుమతి లేకుంటే ర్యాలీకి ముందురోజు పోలీసు అధికారులు తాము చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు కదా అని ప్రశ్నించారు. అరెస్టులతో తమ ఉద్యమం ఆగదని చెప్పారు. ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారని, రెట్టింపు ఉత్సాహంతో ఫిబ్రవరి మొదటి వారంలో పెద్ద ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.

# వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది: మంత్రి పార్థసారథి

**అమరావతి, జనవరి 17:** రాజధాని అమరావతి అభివృద్ధిపై మంత్రి కొలుసు కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. 2014లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి.. 2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోరమైన నమ్మకద్రోహమని ఆరోపించారు. మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని.. ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు.ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే.అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి - బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీకి అమరావతి పాపమే శాపమైందని.. కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నదీ ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్‌కు.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని ప్రమాణాలతో.ఒకప్పుడు.. సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు.. ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని మంత్రి తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్‌తో.. పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు.జగన్.. అసెంబ్లీకి రా.విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెట్టి, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రానికి వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థసారథి ఆరోపించారు. జగన్‌కు నిజంగా ప్రజలపై ప్రేమే ఉంటే.. రాజధానిపై ఉన్న సందేహాలను అసెంబ్లీకి వచ్చి చర్చించాలి తప్ప, బయట ఉండి విష ప్రచారం చేయడం సరైన రాజకీయ ధోరణి కాదన్నారు. 2027-28 నాటికి అంతర్జాతీయ స్థాయి అమరావతిని, అలాగే పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.



# వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి బిగ్ షాక్



**అమరావతి:** వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఏపీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి ఈ నెల 22వ తేదీన ఈడీ ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ఇప్పటికే ఈ కేసులో విస్తృత స్థాయిలో విచారణ చేపట్టిన ఈడీ అధికారులు.. ఇప్పుడు కీలక నేతలపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.ఏపీ లిక్కర్ స్కామ్‌లో భారీగా అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఈడీ అనుమానిస్తోంది. లిక్కర్ పాలసీ అమలు సమయంలో పెద్దఎత్తున హవాలా లావాదేవీలు, మనీ లాండరింగ్ జరిగాయని ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో పలువురు రాజకీయ నాయకులు, అధికారులు, ప్రైవేట్ వ్యక్తుల పాత్ర ఉందని ఈడీ అధికారులు భావిస్తున్నారు.ఈ క్రమంలోనే విజయసాయిరెడ్డికి నోటీసులు జారీ కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. లిక్కర్ స్కామ్‌లో ఆయన పాత్రపై వివరణ ఇవ్వాలని ఈడీ కోరినట్లు సమాచారం. ఇప్పటికే పలువురిని విచారించిన అధికారులు.. కీలక ఆధారాలు సేకరించిన అనంతరం తదుపరి చర్యలకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది.

# పొలిటికల్ పండగెప్పుడు

**ఏలూరు:** పార్టీకి దీర్ఘకాలంగా వెన్నంటే నడిచాం. అప్ప టి వైసీపీ ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టి వేధించినా వెనకడుగు వేయలేదు. భవిష్యత్‌పై ఆశతో ముందుకే నడిచాం. అధికారంలోకి వచ్చిన వెంటనే పదవులు కల్పిస్తారని భావించాం. కానీ, ఏడాదిన్నర గడిచినా పట్టించుకోవడం లేదు. కూటమి ధర్మం అంటూ మమ్మల్ని పక్కన పెట్టేస్తున్నారు. నామినేటెడ్ పదవుల్లో ఎప్పుడు నియమిస్తారు. మా రాజకీయ జీవితాల్లో సంక్రాంతులు ఇంకెప్పుడు వస్తాయి' అంటూ ఏలూరు జిల్లాకు చెందిన ద్వితీయశ్రేణి నాయకులు, ముఖ్య కేడర్ తెలుగుదేశం పార్టీ అధిష్ఠానాన్ని ప్రశ్నిస్తోంది.జిల్లావ్యాప్తంగా నామినేటెడ్ పదవులను ఆశించినా ఇప్పటికి అధిష్ఠానం ఎందుకు కినుక వహిస్తుందో తెలియడం లేదంటూ టీడీపీ సీనియర్ నేతలతోపాటు జనసేనలోను పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దెందులూరు, ఉంగుటూరు, ఏలూరు నియోజకవర్గాల్లో నామినేటెడ్ పదవులు అందుకున్న వారితో కొంత మెరుగ్గా ఉన్నాయి. మండల స్థాయిలో నామినేటెడ్ పదవుల్లో కొంతమేర సమతూకం పాటించినా ఆలయ కమిటీల్లో టీడీపీకే పైచేయిగా ఇచ్చారన్న విమర్శలున్నాయి. ముద్దరబోయిన ఆశలు ఫలించేవా.నూజివీడులో మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు చాలాకాలంగా నామినేటెడ్ పోస్టు ఆశిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్‌లను కలిశారు. అంతకుముందు దుర్గ గుడి ఛైర్మన్ పదవి వస్తుందని అనుకున్నారు. తీరా అది బాలయ్య కోటాలో రాధాకృష్ణను వరించింది. రాబోయే కాలంలో భర్తీ చేసే నామినేటెడ్ కోటాలోనైనా పదవి దక్కుతుందని భావిస్తున్నారు.



# డా. భీమన్న ఖండ్రే ఆత్మకు శాంతి చేకూరాలి: డిప్యూటీ సీఎం పవన్

**అమరావతి, జనవరి 17:** కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డాక్టర్ భీమన్న ఖండ్రమృతి పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.పవన్ ట్వీట్ ఇదే.'కర్ణాటక రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి, మిత్రులు ఈశ్వర్ ఖండ్రే తండ్రి(మాజీ మంత్రి), ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు డా.భీమన్న ఖండ్రే మృతికి చింతిస్తున్నాను. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా ఆయన తుదిశ్వాస విడిచారని తెలిసింది. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. స్వాతంత్ర్య సమరంలో, హైదరాబాద్ కర్ణాటక విముక్తి, కర్ణాటక సమైక్యత ఉద్యమాల్లో డా.భీమన్న ఖండ్రే కీలక పాత్ర పోషించారు. ఈశ్వర్ ఖండ్రేకు, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను' అంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ ట్వీట్ చేశారు.కాగా.. కర్ణాటక మాజీ మంత్రి, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు భీమన్న ఖండ్రే(102) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా గత అర్ధరాత్రి బీదర్ జిల్లా భాల్కి పట్టణంలోని తన నివాసంలో ఖండ్రే తుది శ్వాస విడిచారు. గత కొద్దిరోజులుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడటంతో పాటు రక్తపోటు సమస్యలతో ఆయన కొన్ని రోజులుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా.. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, రవాణా మంత్రిగా ఖండ్రే పనిచేశారు.



# మాటు వేసి కత్తులతో దాడి తునిలో రెచ్చిపోయిన వైసీపీ నేతలు

**కాకినాడ జిల్లా, జనవరి 17:** జిల్లాలోని తుని ప్రాంతంలో వైసీపీ నేతలు(బరితెగించారు. కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామంలో కనుమ పండుగ రోజు ఘోరం జరిగింది. పుట్టినరోజు వేడుకలకు వెళ్లి తిరిగి వస్తున్న టీడీపీ నేతలపై కొందరు వైసీపీ కార్యకర్తలు విచక్షణా రహితంగా దాడి చేశారు. మాటువేసి మరీ కత్తులు, ఇనుప రాడ్లతో ముగ్గురు వ్యక్తులపై దాడి చేశారు. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయివైసీపీ నేతల దాడిలో లాలం బంగారయ్య(30) అనే టీడీపీ నేత తీవ్రమైన కత్తిపోట్లతో నేలకొరిగాడు. వెంటనే ఆయన్ను తుని ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కొద్ది నిమిషాల్లోనే మృతిచెందాడు. గాయపడిన ఇద్దరు టీడీపీ నేతలు ప్రస్తుతం.. కాకినాడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో శ్రీరామ్ పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.ఇదీ జరిగింది.శుక్రవారం రాత్రి ఓ టీడీపీ నేత పుట్టినరోజు వేడుకల నుంచి తిరిగి వస్తుండగా.. సుమారు 20 మంది మంది కలిసి కత్తులు, ఇనుప రాడ్లతో వారిపై దాడి చేశారు. ఇరు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. ఘటన తర్వాత గ్రామానికి చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టీడీపీ నేతలపై దాడితో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టీడీపీ నేతలపై దాడి ఘటన జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది.నచ్చజెప్పే ందుకు వెళ్లిన పాపానికి.మరోవైపు.. తొండంగి మండలం ఏ.కొత్తపల్లి తూర్పు వీధిలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయారు. గుండాట డబ్బుల పంపకాల్లో వైసీపీలో రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగింది. ఘర్షణ తీవ్రస్థాయి చేరడంతో వారికి నచ్చజెప్పేందుకు వెళ్లిన టీడీపీ నేతలపైనే తిరిగి దాడి చేశారు వైసీపీ కార్యకర్తలు. వీరిని ఒక వర్గంగా భావించి బీరు బాటిళ్లు, కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో టీడీపీకి చెందిన కొంజర్ల గోవిందు, నామాల గోపికి గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# సంక్రాంతి ప్రయాణికులకు అలర్ట్ 500 స్పెషల్ సర్వీసులు



**విజయవాడ:** సంక్రాంతి పండక్కి సొంతూర్లకు వచ్చి తిరుగు ప్రయాణం అయ్యే వారికోసం ఆర్టీసీ 500 ప్రత్యేక బస్సులు నడపాలని నిర్ణయించింది. శని, ఆది, సోమ, మంగళవారాల్లో ఈ బస్సులు నడుస్తాయి. ఆదివారం భారీగా బస్సులు నడపాల్సి వస్తుందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. పండుగ ముందు హైదరాబాద్‌కు పెద్దగా బస్సులు నడపని ఆర్టీసీ అధికారులు తిరుగు ప్రయాణాల సందర్భంగా మాత్రం హైదరాబాద్ రూట్‌పై దృష్టి పెట్టారు. పండుగకు ముందు కేవలం 35 స్పెషల్స్ హైదరాబాద్‌కు నడవగా, పండుగ తర్వాత రోజుకు 85కు తగ్గకుండా నడపాలని నిర్ణయించారు.అదనపు బస్సులు..హైదరాబాద్ 85 బస్సులు, చెన్నై 10, బెంగళూరు 5 బస్సుల చొప్పున మంగళవారం వరకు నడపాలని భావిస్తున్నారు. అవసరమైతే అదనపు బస్సులు కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. రాజమండ్రి, నరసాపురం, భీమవరం, రాజోలు, అమలాపురం, కాకినాడ, నిడదవోలు తదితర ప్రాంతాల నుంచి పీఎన్బీఎస్‌కు రోజుకు 70 స్పెషల్ బస్సులు నడపాలని నిర్ణయించారు. విజయవాడ నుంచి రాయలసీమ జిల్లాలకు కూడా డిమాండ్‌ను బట్టి స్పెషల్స్ వేస్తారు.విద్యార్థుల కోసం.రాయలసీమ నుంచి వేలాదిమంది విద్యార్థులు విజయవాడ పరిసర ప్రాంతాల్లో చదువుకుంటారు. సెలవులు ఇస్తే ఈ రూట్లో రద్దీ ఉంటుంది. అయితే, ఈ నెల 28న జేఈఈ మెయిన్స్ పరీక్షల నేపథ్యంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు అవుటింగ్ ఇవ్వలేదు. దీంతో పెద్దగా రాకపోకలు లేవు. అయినప్పటికీ ఈ మార్గంలో డిమాండ్‌ను బట్టి స్పెషల్స్ నడపడానికి సిద్ధం చేస్తున్నారు.

# ఏపీఎస్ఆర్టీసీకి ప్రతిష్టాత్మక అవార్డుపై మంత్రి మండిపల్లి రియాక్షన్

**అమరావతి, జనవరి 17:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)కు మరో జాతీయ అవార్డు దక్కింది. రాష్ట్రవ్యాప్తంగా బస్టాప్‌లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ () విజయవంతంగా అమలు చేసినందుకు గానూ ఏపీఎస్ఆర్టీకి ప్రతిష్టాత్మకమైన గవర్నెన్స్ నౌ -- 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డ్ వరించింది. ఈ అవార్డు ద్వారా ప్రయాణికుల సౌకర్యార్థం డిజిటల్ సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించిన ఏపీఎస్ఆర్టీసీ కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.ఈ అవార్డుపై రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పందిస్తూ.. ఏపీఎస్ఆర్టీసీకి ప్రతిష్టాత్మక గవర్నెన్స్ నౌ - 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అవార్డు రావడం గర్వకారణమని అన్నారు. ఈ విజయం ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది అందరూ ప్రజలకు అంకితభావంతో అందిస్తున్న సేవలకు నిదర్శనమని అభివర్ణించారు. ప్రధాన బస్టాప్‌లలో అమలు చేసిన ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రయాణికులకు రియల్- టైమ్, స్పష్టమైన సమాచారం అందుతోందని తెలిపారు. ముందస్తు సమాచారం అందించడం వల్ల సేవల నాణ్యత గణనీయంగా పెరిగిందని మంత్రి తెలిపారు.ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావుతో పాటు సిబ్బందిని మంత్రి అభినందించారు. సీఎం చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకు ని ఆర్టీసీ ముందడుగులు వేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రయాణికులకు మరింత ఆధునిక, సౌకర్యవంతమైన సేవలు అందిస్తామన్నారు. ప్రజా రవాణా రంగంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పండుగల సమయంలో సాధారణ కొనసాగిస్తూ ఏపీఎస్ఆర్టీసీని దేశానికి ఆదర్శంగా నిలబెడతామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.



# తిరుమలలో శిలాతోరణం వరకు భక్తుల రద్దీ 20 గంటల్లో సర్వదర్శనం



**తిరుమల :** కష్ట నివారణ గోవిందా.. ఆపద్భాందవ గోవిందా అంటూ భక్తులు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండిపోయి శిలాతోరణం వరకు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు లేని భక్తులకు 20 నుంచి 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు.శుక్రవారం 78,733 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా 31,146 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.41 కోట్లు ఆదాయం వచ్చిందని వెల్లడించారు.

# సంక్రాంతి వేడుకల పేరిట జూదం, కోడిపందేల హవా

**ఉయ్యూరు, జనవరి 17 :** ఉయ్యూరు మండల పరిధిలో మూడు రోజుల పాటు కోడిపందేలు పేకాట, కాయ్ రాజా కాయ్‌లు పెద్దఎత్తున జరిగాయి. పెదఓగిరాల సెంటర్ సమీపాన, ఆకునూరు, కాటూరులో భారీగా బరులు ఏర్పాటు చేసి పెద్దఎత్తున కోడి పందేలు వేశారు. పెదఓగిరాల బరిలో పెద్ద టెంట్లు వేసి తెలంగాణా నుంచి వచ్చిన వారు జూదం ఆడేందుకు హైటెక్ ఏర్పాట్లు చేశారు. పొట్టేళ్ల పందేలు, ఎడ్ల పూటీ లాగుడు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కోడి పందేలు తిలకించేందుకు మహిళలు, యువతులు తరలివచ్చి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గ్యాలరీల్లో కూర్చుని సెల్‌ఫోన్లలో వీడియోలు తీసి సందడి చేశారు. లక్షల్లో కోడిపందేలు నిర్వహించి ఎక్కువ పందేలు గెలిచిన వారికి కారు, బుల్లెట్ మోటార్ సైకిళ్ల బహుమతులు ఇచ్చారు.చేతులు మారిన నోట్లకట్టలుహనుమాన్ జంక్షన్ రూరల్: సంక్రాంతి సంబరాల్లో భాగంగా బాపులపాడు మండల వ్యాప్తంగా తొడగొట్టిన కోడిపందేలు (కత్తులతో జరిగే పందాలు) అత్యంత ఆహ్లాదకరంగా జరిగాయి. బరిలో దిగిన కోడిపుంజులు పౌరుషంతో ప్రత్యర్థి కోడి పడిపోయినా పోరాటం ఆపలేదు. ఎత్తుడు, దింపుడు పందాల జోరులో రూ.500 నోట్లకట్టలు మారాయి. పందెపురాయుళ్లతో పాటు వీక్షకులు కూడా తగ్గేదేలా అంటూ భారీగా పందాలు కట్టారు. తిప్పనగుంట, వేలేరు, సింగన్నగూడెం, బిళ్లనపల్లి తదితర గ్రామాల్లో నిర్వహించిన పందెల్లో లక్షల్లో బెట్టింగులు జరిగాయి. వీఐపీలు, సామాన్యుడు అనే తేడా లేకుండా పందెల్లో భారీగా పాల్గొన్నారు.సర్వీసు రోడ్డుపై ట్రాఫిక్ ఉయ్యూరు: విజయవాడ- మచిలీపట్నం జాతీయ రహదారిలో పెదఓగిరాల సెంటర్ సమీపాన కోడి పందేలకు వచ్చిన వారి వాహనాలు నిలపడంతో సర్వీసు రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పెద ఓగిరాల వద్ద సర్వీసు రోడ్డును అనుకుని పొలంలో భారీగా కోడిపందేల బరి ఏర్పాటు చేశారు. పందేలకు వచ్చే వారి వాహనాలు బరివద్ద ఖాళీస్థలంలో నిలిపేందుకు కార్లు, సైకిళ్లకు వందల రూపాయలు పార్కింగ్ ఫీజు వసూలు చేశారు.



## గణతంత్ర దినోత్సవం వేళ హై అలర్ట్ ఉగ్ర ముప్పుపై నిఘావర్గాల హెచ్చరిక



**ఢిల్లీ:** 2026 గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా భద్రతా సంస్థలు రాష్ట్రాలకు హై అలర్ట్ ప్రకటించాయి. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీని లక్ష్యంగా చేసుకుని ఉగ్రదాడి జరిగే అవకాశముందని నిఘా వర్గాలుహెచ్చరించాయి. ఖలిస్థానీ, బంగ్లాదేశ్ కేంద్రంగా పనిచేసే ఉగ్ర గ్రూపులు ఢిల్లీ, హరియాణా, పంజాబ్, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్, ముంబై, హైదరాబాద్ సహా పలు ప్రధాన నగరాల్లో దాడులకు పాల్పడే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ బ్యూరో హెచ్చరించింది.ఆయా నగరాల్లోని రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఉగ్రమూకలు గగనతలం నుంచి డ్రోన్ల ద్వారా దాడులు జరిపే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని ముఖ్య ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ నిఘా పెంచారు అధికారులు. ఇప్పటికే సుమారు 50,000 మందికి పైగా పోలీసులు, 65 కంపెనీల పారామిలిటరీ దళాలు ఢిల్లీలో మోహరించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాల భద్రతా బలగాలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో పేర్కొంది.

## రూ.10 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తాం సింగర్‌కు లారెన్స్ బిష్ణోయ్ ముఠా వార్నింగ్



**న్యూఢిల్లీ:** ప్రముఖ బాలీవుడ్ గాయకుడు, పంజాబీ సింగర్ బి ప్రాక్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. వారం రోజుల్లోగా రూ.10 కోట్లు ఇవ్వకపోతే దారుణమైన పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆ ముఠా హెచ్చరించింది. ప్రాక్ సహోద్యోగి, గాయని దిల్నూర్ ఫోన్ కాల్స్, ఒక వాయిస్ మెసేజ్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చాయి.టైమ్‌లైన్ ఇదే.జనవరి 5వ తేదీన దిల్నూర్ మొబైల్‌కు అంతర్జాతీయ నంబర్ నుంచి రెండు సార్లు కాల్స్ వచ్చాయి. అయితే.. ఆమె స్పందించలేదు. మరుసటి రోజు మళ్లీ కాల్ రావడంతో ఆమె క్లుప్తంగా సమాధానమిచ్చి, అనుమానం రావడంతో కాల్‌ను కట్ చేశారు. కొద్దిసేపటి తర్వాత జైలులో ఉన్న లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అర్జు బిష్ణోయ్ పేరుతో ఆమెకు ఒక వాయిస్ మెసేజ్ వచ్చింది.ఆడియోలో ఏముందంటే.'హలో, అర్జు బిష్ణోయ్ మాట్లాడుతున్నాను. మాకు రూ.10 కోట్లు కావాలని బి ప్రాక్‌కు చెప్పు. మీకు వారం రోజులు గడువు ఇస్తున్నాం. మీరు ఏ దేశానికి పారిపోయినా అతనితో పాటు ఉండే ఎవర్నీ విడిచిపెట్టం. ఇది ఫేక్ మెసేజ్ అనుకోవద్దు. డబ్బు ఇవ్వకుంటే అతన్ని మట్టిలో కలిపేస్తాం' అని ఆ ఆడియోలో హెచ్చరించారు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన దిల్నూర్ జనవరి 6న మొహాలి ఎస్ఎస్పీకి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. క్రిమినల్ గ్యాంగ్‌తో సంబంధమున్న ఎక్స్‌టార్షన్ కేసుగా పరిగణించిన పోలీసులు.. దీనిపై వెంటనే దర్యాప్తు చేపట్టారు.

## ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు ఇండియాకు చేరిన రెండు విమానాలు




**ఇరాన్:** ఇరాన్‌లో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. నిరసనల కారణంగా ఇప్పటివరకు సుమారు రెండు వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇరాన్‌లోని భారతీయులు జాగ్రత్తగా ఉండాలని, వీలైనంత త్వరగా ఇండియాకు వచ్చేయాలని సూచించింది. శుక్రవారం రాత్రి రెండు కమర్షియల్ విమానాలు భారతీయులతో ఢిల్లీ చేరుకున్నాయి. అయితే.. అవి రెండూ రెగ్యులర్ విమానాలే. భారతీయులను ఇరాన్ నుంచి ఇండియాకు తరలించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన విమానాలు కాదు. ఇక.. భారత ప్రభుత్వం అక్కడి పరిస్థితులను బట్టి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది.ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని అత్యవసరమైతే తప్ప ఇరాన్‌కు ప్రయాణించవద్దని భారతీయులను హెచ్చరించింది. ఇరాన్ ఎయిర్ స్పేస్ తాత్కాలికంగా మూసివేయడంతో జనవరి 15 నుంచి రెండు దేశాల మధ్య పలు విమాన సర్వీసులు రద్దయ్యాయి. ఇప్పుడిప్పుడే ఎయిర్ స్పేస్ పరిస్థితులు సాధారణ స్థితిలోకి వస్తున్నాయి. దీంతో భారతీయులు అక్కడి నుంచి ఇండియాకు వచ్చేస్తున్నారు. విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వం తమకు ఎంతో సాయం చేసిందని అంటున్నారు. శుక్రవారం రాత్రి ఇండియాకు చేరుకున్న ఓ ఎంబీబీఎస్ విద్యార్థిని మీడియాతో మాట్లాడుతూ.. 'నేను నిరసనల గురించి విన్నాను. కానీ, నేరుగా చూడలేదు. అక్కడ ఇంటర్‌నెట్ కూడా లేదు' అని చెప్పుకొచ్చారు. మరో వ్యక్తి స్పందిస్తూ.. 'మేము బయటకు వెళ్లినపుడు నిరసనకారులు కారుకు అడ్డంగా వచ్చారు. కొంచెం ఇబ్బంది పెట్టారు. అక్కడ ఇంటర్‌అబశ్రీశ్రీనెట్ కూడా లేదు. ఆ కారణంతో ఇండియాలోని మా కుటుంబాలకు విషయం చెప్పలేకపోయాం. ఆఖరికి ఇండియన్ ఎంబసీని కూడా సంప్రదించలేకపోయాం' అని వాపోయారు. ఓ ఇంజనీర్ మాట్లాడుతూ.. 'ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్నాయి. నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి' అని అన్నారు.

## మహారాష్ట్ర స్థానిక ఎన్నికల్లో ఏఐఎంఐఎం సత్తా

**ముంబై:** హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఏఐఎంఐఎం మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటింది. కీలక మున్సిపల్ కార్పొరేషన్లలో 125 స్థానాల్లో విజయం సాధించింది. మహారాష్ట్ర రాజకీయాలలో ఒక బలమైన శక్తిగా తన ఉనికిని చాటుకున్నది. ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఈ విజయానికి తీవ్రంగా కృషి చేశారు. సోదరుడు అక్బరుద్దీన్ ఒవైసీతో కలిసి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమీకరించారు.కాగా, జనవరి 3 నుంచి 13 వరకు ఇద్దరు సోదరులు కలిసి ఔరంగాబాద్, మాలేగావ్, నాందేడ్, నాగ్‌పూర్, ముంబై అంతటా 12కు పైగా బహిరంగ సభల్లో ప్రసంగించారు. వీలైనన్ని ఎక్కువ సభల్లో పాల్గొనేందుకు హెలికాప్టర్లలో ప్రయాణించారు. ఎన్నికల ప్రచారంలో స్థానిక సమస్యలను అసదుద్దీన్ ఒవైసీ బలంగా లేవనెత్తారు. మౌలిక సదుపాయాలు, తాగు నీరు, పారిశుధ్యం, పౌర సేవా లోపాలను ఎత్తిచూపారు. ఈ సమస్యల పరిష్కారంపై ఓటర్లకు హామీ ఇచ్చారు.మరోవైపు చిన్న కమ్యూనిటీ ర్యాలీలతో పాటు పాద యాత్ర ద్వారా స్థానికులకు అసదుద్దీన్ ఒవైసీ చేరువయ్యారు. తన ప్రసంగాల్లో రాజకీయాల్లో మహిళల పాత్ర గురించి ప్రధానంగా ప్రస్తావించారు. ఇస్లాంలో మహిళల శక్తిని చాటేందుకు మతపరమైన కొటేషన్లను ప్రస్తావించారు. బీహార్‌లో మహిళా ఓటర్లు పార్టీని ఎలా గెలిపించారో అన్నది ఉదాహరించారు. కాంగ్రెస్, శివసేన, ఇతర పార్టీల దొంగ హామీలను నిలదీశారు. అలాగే మహారాష్ట్రలోని పార్టీ నేతల మధ్య నెలకొన్న విభేదాలను పరిష్కరించి వారిని సమన్వయం చేశారు.

## ఈ పోరాటం ముగియలేదు బీఎంసీ చేజారడంపై ఉద్ధవ్ పార్టీ తొలిస్పందన



**ముంబై:** బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 25 ఏళ్ల తర్వాత శివసేన ఆధిపత్యానికి బీజేపీ-షిండే శివసేన కూటమి గండికొట్టడంతో ఉద్ధవ్ ఠాక్రే సారథ్యంలోని శివసేన తొలిసారి స్పందించింది. మహారాష్ట్రలో రాజకీయ యుద్ధం ఇంతటితో ముగిసినట్టు కాదని.. మరాఠా ప్రజలకు సముచిత గౌరవం దక్కేంత వరకూ ఈ పోరాటం కొనసాగుతుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొంది.'యుద్ధం ఇప్పటితో ముగియలేదు. మరాఠా వ్యక్తులకు తగినంత గౌరవం దక్కేంత వరకూ ఈ పోరాటం ఇలాగే కొనసాగుతుంది' అని శివసేన యూబీటీ ట్వీట్ చేసింది.సీట్లు.. ఓట్లుబీఎంసీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ, ఏక్‌నాథ్ షిండే శివసేన కూటమి ఏకైక పెద్ద కూటమిగా నిలిచింది. శివసేన(యూబీటీ), మహారాష్ట్ర నవనిర్మాణ సేన(ఎంఎన్ఎస్) కూటమి సైతం గణనీయంగా సీట్లు, ఓట్లు సాధించింది. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన అధికారిక లెక్కల ప్రకారం.. బీజేపీ 89 సీట్లు గెలుచుకుంది. ఆ పార్టీకి 11,79,273 ఓట్లు పోలయ్యాయి. 21.58 శాతం ఓటింగ్ షేర్ సాధించింది. గెలిచిన అభ్యర్థుల్లో బీజేపీ ఓట్ షేర్ 45.22 శాతంగా ఉంది. దీంతో ఏకైక పెద్దపార్టీగా బీజేపీ నిలిచింది. బీజేపీ భాగస్వామి పార్టీ అయిన శివసేన(షిండే వర్గం) 29 సీట్లు గెలుచు కుంది. 2,77,326 ఓట్లు సాధించింది. మొత్తం ఓట్ షేర్‌లో 5 శాతం దక్కించు కుంది. బీజేపీ-శివసేన(షిండే) కలిసి బీఎంసీలో అతిపెద్ద కూటమిగా నిలిచింది. ఎంఎన్ఎస్‌తో కలిసి పోటీ చేసిన శివసేన (యూబీటీ) 65 సీట్లు గెలుచుకుంది. యూటీబీ సారథ్యంలోని సేనకు 7,17,735 ఓట్లు వచ్చాయి. మొత్తం పోలైన ఓట్లలో ఇది 13.13 శాతం. ఎంఎన్ఎస్ 6 సీట్లు దక్కించుకుంది. 74,946 ఓట్లు గెలుచుకుని.. 1.37 శాతం ఓట్ షేర్ సంపాదించింది. కాంగ్రెస్ పార్టీ 24 సీట్లు గెలుచుకుని 4.44 శాతం ఓట్ షేర్ సాధించింది. ఇతర పార్టీల్లో ఎఐఎంఐఎం 8 సీట్లతో 68,072 ఓట్లు సాధించింది. ఎన్సీపీ 3 సీట్లు, సమాజ్‌వాదీ పార్టీ 2 సీట్లు, ఎన్సీపీ(శరద్‌చంద్ర పవార్) పార్టీ ఒక సీటు

## ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడంలో ఎన్డీఏ సర్కార్ ఫెయిల్ ఇండౌర్‌పై రాహుల్ ఎద్దేవా



**మధ్యప్రదేశ్:** ఇండౌర్‌లో జరిగిన కలుషిత నీటి మరణాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాగీరథ్‌పుర ప్రాంతంలో కలుషిత జలాలు తాగి ఆస్పత్రి పాలైన బాధితులను రాహుల్ పరామర్శించారు. ఇటీవల భాగీరథ్‌పుర ప్రాంతంలో మురుగు కలిసిన నీళ్లు తాగడంతో డయేరియా, వాంతుల బారిన పడి నగరంలో ఏడుగురు మృతి చెందారు. పలువురు ఆస్పత్రి పాలైయ్యారు. ఈ నేపథ్యంలో బాధితులు చికిత్స పొందుతున్న బాంబే ఆస్పత్రికి వెళ్లిన రాహుల్ వారిని కలుసుకున్నారు. స్వచ్ఛమైన తాగునీరు కూడా లేని స్మార్ట్ సిటీ: రాహుల్‌బాధితులతో మట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. బాధితులకు ధైర్యం చెప్పిన రాహుల్ గాంధీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి భాగీరథ్‌పుర్ ప్రాంతానికి వెళ్లిన రాహుల్ బాధిత కుటుంబాలతో మాట్లాడారు. తర్వాత మీడియాతో మాట్లాడిన రాహుల్, ఇండౌర్ స్వచ్ఛమైన తాగునీరు కూడా లేని ఒక కొత్త నమూనా స్మార్ట్ సిటీ అని ఎద్దేవా చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడం, కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందని రాహుల్ ఆరోపించారు.రాజకీయం కాదు, మద్దతు ఇవ్వడానికే వచ్చా!"చాలా నగరాల్లో ఇదే జరుగుతోంది. స్వచ్ఛమైన నీటిని అందించడం, కాలుష్యాన్ని నియంత్రించడమనేది ప్రభుత్వ బాధ్యత. వీటిని ప్రభుత్వం నెరవేర్చడం లేదు. ఇక్కడ ప్రభుత్వానికి బాధ్యత ఉంటే దానిని వారు నిర్వర్తించాలి. వీళ్లు(బాధితులు) అదే కోరుకుంటున్నారు. వారికి మద్దతు ఇవ్వడానికే వచ్చాను. ఇందులో ఎలాంటి రాజకీయం లేదు. విపక్ష నేతగా ఇక్కడికి వచ్చాను. ఇక్కడ ప్రజలు చనిపోతున్నారు. ఇక్కడ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందడం లేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి అభ్యంతరం లేదన్న రాహుల్"ప్రజల సమస్యలను లేవనెత్తి, వారికి మద్దతు ఇవ్వడానికి వచ్చాను. ఇందులో ఎటువంటి తప్పులేదు. ఇది నా బాధ్యత. వారికి సహాయం చేయడానికి, వారికి అండగా నిలబడటానికి నేను ఇక్కడ ఉన్నాను. మీరు దీన్ని ఎలా పిలిచినా నాకు పర్వాలేదు. కావాలంటే దీన్ని రాజకీయమని పిలవండి. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. నేను వీరికి మద్దతు ఇవ్వడానికి వచ్చాను. వీరికి స్వచ్ఛమైన మంచినీటిని అందించాలి" అని రాహుల్ డిమాండ్ చేశారు.నిందలు వేయడంలో బీజేపీ సర్కార్ బిజీమరోవైపు, బీజేపీ ప్రభుత్వం నిందలు వేయడంలోనే బిజీగా ఉందని కాంగ్రెస్ పార్టీ మధ్య ప్రదేశ్ అధ్యక్షుడు జితు పట్వారీ ఆరోపించారు. మధ్యప్రదేశ్‌ను 20 ఏళ్లకు పైగా పాలిస్తున్న బీజేపీ, తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారి బాధను అర్థం చేసుకోలేదంటూ మండిపడ్డారు. కానీ రాహుల్ గాంధీ మాత్రం అర్థం చేసుకుంటారని అన్నారు. "ఇండౌర్?లో విషపూరిత నీటి కారణంగా అనేక మరణించారు. మధ్యప్రదేశ్ ప్రభుత్వం, నిందలు, ప్రతినిందల రాజకీయాల్లో నిమగ్నమై ఉంది. రాష్ట్రంలో 20 సంవత్సరాలకు పైగా బీజేపీ పాలన ఉంది. ఇండౌర్? నగరంలో బీజేపీ నేతృత్వంలోని మున్సిపల్ కార్పొరేషన్ సుమారు 25 సంవత్సరాలుగా ఉంది. ఆ నియోజకవర్గాన్ని 30 సంవత్సరాలకుపైగా బీజేపీ ఎంపీ పాలించారు . కానీ స్వచ్ఛమైన (శుభ్రమైన) తాగునీరు అందించడంలో విఫలమయ్యారు" అంటూ విమర్శలు గుప్పించారు."ఇండౌర్?కు రాహుల్ గాంధీ రావడం వెనుక ఉద్దేశ్యం ఇక్కడ జరిగిన సంఘటనలో బాధితుల కుటుంబాలకు సంఘీభావం తెలియజేయడం, వారితో కలిసి ఘటన వెనుక ఉన్న కారణాలు ఏమిటో అట్టడుగు స్థాయిలో అర్థం చేసుకోవడం. నిస్సందేహంగా ఏడుగురు మరణించడం ఇండౌర్?పై ఒక మచ్చ. రాజ్యాంగం మనకు పరిశుభ్రమైన నీటిని పొందే హక్కును ఇస్తుంది. ఇది మున్సిపల్ కార్పొరేషన్ బాధ్యత. కానీ నీరు ఎందుకు అందించడం లేదు?" అంటూ ప్రశ్నించారు.

## 150 వసంతాల వందేమాతరం థీమ్‌తో రిపబ్లిక్ డే పరేడ్ వారసత్వాన్ని చాటేలా 30 శకటాల ప్రదర్శన




**ఢిల్లీ :** 150 వసంతాల వందేమాతరం అనే థీమ్‌తో ఈసారి దేశ రాజధాని దిల్లీ లో రిపబ్లిక్ డే పరేడ్ జరగనుంది. ఈసందర్భంగా జాతీయ గేయం వందేమాతరానికి సంబంధించిన పెయింటింగ్‌లను ప్రదర్శిస్తారు. పుష్పాలంకరణలు చేస్తారు. సాంస్కృతిక కళా ప్రదర్శనలను నిర్వహిస్తారు. వందేమాతరాన్ని దేశానికి అందించిన బంకిమ్ చంద్ర ఛటర్జీకి నివాళులు అర్పిస్తారు. పరేడ్ ముగింపు కార్యక్రమంలో వందేమాతరం అని రాసి ఉన్న బ్యానర్‌ను భారీ సైజు బెలూన్లతో గాలిలోకి విడుదల చేస్తారు.వివిధ రంగాలకు చెందిన 10వేల మందికిపైగా ప్రత్యేక అతిథులకు పంపనున్న జనవరి 26 పరేడ్ ఆహ్వాన పత్రాలపై 150 వసంతాల వందేమాతరం థీమ్‌ను అద్దంపట్టే లోగో కూడా ఉంటుంది. దేశ సాంస్కృతిక వారసత్వాన్ని, ప్రస్తుత వికాసాన్ని చాటిచెప్పేలా 30 శకటాలను పరేడ్‌లో ప్రదర్శించనున్నారు. స్వతంత్రతా కా మంత్ర్ - వందే మాతరం, సమృద్ధి కా మంత్ర్ - ఆత్మనిర్భర్ భారత్ అనే థీమ్‌అబశ్రీశ్రీతో కూడిన శకటాలను పరేడ్ కోసం సిద్ధం చేస్తున్నారు. ఈసారి భారత రిపబ్లిక్ డే పరేడ్‌అబశ్రీశ్రీలో ముఖ్య అతిథులుగా యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లీయెన్ పాల్గొననున్నారు.కర్తవ్య పథ్ ఆవరణలో తేజేంద్ర కుమార్ మిత్రా పెయింటింగ్స్‌రిపబ్లిక్ డే పరేడ్ జరగనున్న కర్తవ్య పథ్ ఆవరణ చుట్టూ ప్రముఖ చిత్రకారుడు తేజేంద్ర కుమార్ మిత్రా గీసిన వందేమాతరం పెయింటింగ్‌ల ప్రింట్లను ప్రదర్శిస్తామని సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. వందేమాతర గేయంలోని ప్రారంభ వాక్యాలతో ఆయన అద్భుతంగా గీసిన పెయింటింగ్‌లు 1923లోనే 'వందే మాతరం ఆల్బమ్‌అబశ్రీశ్రీలో ప్రచురితమయ్యాయని తెలిపారు. 103 ఏళ్ల తర్వాత ఇప్పుడు వాటన్నింటిని చూసే అవకాశం పరేడ్‌కు వచ్చే వారికి లభిస్తుందన్నారు. భారత సైన్యం, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఆర్‌పీఎఫ్) కలిసి జనవరి 19 నుంచి 26 వరకు వందేమాతరం థీమ్‌తో దేశంలోని 120కిపైగా నగరాల్లోని 235 ప్రాంతాల్లో బ్యాండ్ పర్ఫామెన్స్‌లు ఇస్తాయని తెలిపారు.ఏ థీమ్‌తో ఏ శకటం ?రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రదర్శించనున్న 30 శకటాలలో 17 శకటాలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందినవి. మిగతా 13 శకటాలు వివిధ సంబంధించినవి.మొత్తం 30 శకటాలలో దాదాపు 2,500 మంది కళాకారులు ప్రదర్శనలు ఇవ్వనున్నారు.గుజరాత్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల శకటాలు వందేమాతరం థీమ్‌తో ఉంటాయి.భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామం థీమ్‌తో బంగాల్ శకటం ఉంటుంది.కేంద్ర హౌజింగ్, పట్టణ వ్యవహారాల శాఖ శకటంపై 150 వసంతాల వందేమాతరం థీమ్‌ను పూల అలం కరణతో ప్రదర్శించనున్నారు.వందేమాతరం : దేశపు ఆత్మఘోష అనే ప్రదర్శించనుంది.ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో రక్షణ శాఖ శకటాన్ని ప్రదర్శించనుంది. భారత త్రివిధ దళాల ఉమ్మడి శౌర్య పరాక్రమాలను చూపేలా ఈ శకటం ఉంటుంది.అసోం రాష్ట్రం ఆశిరాకాండి అనే కళా గ్రామాన్ని శకటంలో ప్రదర్శించనుంది.మహారాష్ట్ర శకటంలో గణేశ్ మహోత్సవ్‌ను ఆత్మనిర్భరతకు ప్రతీకగా చూపనున్నారు.నేల నుంచి సిలికాన్ దాకా అనే థీమ్‌తో ఒడిశా శకటం ఉండనుంది. వికాసాన్ని, సంప్రదాయంతో ముడిపెట్టి చూపడం దీని లక్ష్యం.ఈవీ తయారీ హబ్‌గా భారత్ ఎదుగుతున్న తీరును అద్దంపట్టేలా తమిళనాడు శకటం ఉంటుంది.వాటర్ మెట్రో, 100 శాతం డిజిటల్ పాలనను అద్దంపట్టేలా కేరళ శకటం ఉంటుంది.హార్న్‌బిల్ పండుగను సాంస్కృతిక ఘనత, పర్యాటక ఆకర్షణ, ఆత్మని ర్భరతలకూ చూపే శకటాన్ని నాగాలాండ్ ప్రదర్శించనుంది.

## చాబహార్ పోర్టుపై అమెరికాతో సంప్రదింపులు జరుపుతున్నాం




**ఢిల్లీ :** ఇరాన్‌లోని వ్యూహాత్మకమైన చాబహార్ ఓడరేవు అభివృద్ధి విషయంలో భారత్ వ్యూహాత్మంగా అడుగులు వేస్తోంది. ఇరాన్‌తో వ్యాపార సంబంధాలు కొనసాగించే దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 25 శాతం అదనపు సుంకాలను విధిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, భారత్ తన ప్రయోజనా ను కాపాడుకోవడానికి అమెరికాతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణ్?ధీర్ జైస్వాల్ తెలిపారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఇరాన్‌లోని ప్రస్తుత పరిస్థితిని వివరించారు.'ఇరాన్ దక్షిణ తీరంలో ఉన్న సిస్తాన్--బలూచిస్థాన్ ప్రావిన్స్లోని చాబహార్ పోర్టు అభివృద్ధిలో భారత్ కీలక భాగసామిగా ఉంది. ఈ పోర్టు భారత్‌కు ఆఫ్ఘనిస్థాన్, మధ్య ఆసియా దేశాలతో నేరుగా వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకునే వ్యూహాత్మక పోర్టుగా ఇండియా భావిస్తోంది. గత ఏడాది సెప్టెంబర్‌లో ఇరాన్‌పై అమెరికా కఠిన ఆర్థిక ఆంక్షలు విధించినప్పటికీ చాబహార్ పోర్టు ప్రాజెక్టు విషయంలో భారత్‌కు ఆరు నెలల మినహాయింపు ఇచ్చింది. ఈ మినహాయింపు 2026 ఏప్రిల్ 26తో ముగియనుంది. దీనిపై మేము అమెరికాతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తున్నాం' చాబహార్ పోర్టుపై మీడియా ప్రశ్నకు రణ్?ధీర్ జైస్వాల్ స్పందించారు.అమెరికా తాజా టారిఫ్ ప్రకటనల నేపథ్యంలో భారత్ ఈ ప్రాజెక్టు నుంచి వెనక్కు తగ్గే ఆలోచనలో ఉందన్న వార్తలు వచ్చినప్పటికీ రణ్?ధీర్ జైస్వాల్ దీనిపై ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ క్రమంలో చాబహార్ పోర్ట్ ప్రాజెక్ట్‌కు భారత్ ఇస్తామన్న సుమారు 120 మిలియన్ డాలర్లను బదిలీ చేసే ప్రక్రియలో ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా, చాబహార్ ఓడరేవు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి ఒక కొత్త స్వతంత్ర సంస్థను ఏర్పాటు చేసే అవకాశాన్ని కూడా భారత్ పరిశీలిస్తోంది. అయితే దీనికి అమెరికా ఏమేరు ఒప్పుకుంటుందనేది చూడాలి.

# రోహిత్ కెప్టెన్సీ కోల్పోవడంలో అజీత్ అగార్కర్, గంభీర్ పాత్ర

**• భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ సంచలన వ్యాఖ్యలు**



టీమ్ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ వన్డే కెప్టెన్సీని కోల్పోవడం వ్యవహారంపై భారత మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. గతేడాది రోహిత్ నాయకత్వంలో టీమ్ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గింది. అయినప్పటికీ అతడిని కెప్టెన్సీ నుంచి తప్పించడం వెనుక హైడ్రామా జరిగిందని అన్నాడు. రోహిత్ కెప్టెన్సీ కోల్పోవడంలో బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజీత్ అగార్కర్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పాత్ర ఉందని మనోజ్ తివారీ ఆరోపించాడు. తాజాగా జాతీయ మీడియా ఇంటర్వ్యూలో పాల్గొన్న తివారీ ఈ వ్యాఖ్యలు చేశాడు. భారత్‌కు టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ అందించిన ఉత్తమ కెప్టెన్ రోహిత్‌ను అకస్మాత్తుగా నాయకత్వ బాధ్యతల నుంచి తప్పించడం సరైంది కాదని తివారీ అన్నాడు. ఇది కచ్చితంగా రోహిత్‌ను అవమానించినట్లేనని అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'అగార్కర్ వ్యక్తిత్వం ఉన్నవాడు. అతడు డెసిషన్ మేకర్. ఎంతటి పెద్ద నిర్ణయాలు తీసుకోవడానికైనా అగార్కర్ వెనుకాడడు. అయితే ఇలాంటి నిర్ణయాన్ని మాత్రం అతడు ఒక్కడే తీసుకొని ఉండడు. ఈ నిర్ణయం వెనుక మరొకరు ఉండవచ్చు. అగార్కర్ చీఫ్ సెలెక్టర్ హోదాలో, కోచ్ సూచనల మేరకే ఈ నిర్ణయం తీసుకుని ఉండాలి. అందుకే దీనికి ఇద్దరూ బాధ్యులే' అని మనోజ్ తివారీ జఅయితే గతేడాది మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన తర్వాత రోహిత్ మే నెలలో టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చేశాడు. కేవసం వన్డేలపైనే దృష్టి పెట్టాడు. ఈ క్రమంలోనే ఆసీస్ సిరీస్‌కు సిద్ధమవుతుండగా రోహిత్‌ను బీసీసీఐ కెప్టెన్ బాధ్యతల నుంచి తప్పించింది. యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌ను మేనేజ్‌మెంట్ వన్డే, టెస్టు ఫార్మాట్‌కు కెప్టెన్‌గా నియమించింది. పొట్టి ఫార్మాట్ టీ20లకు సూర్యకుమార్ యాదవ్ సారథిగా వ్యవహరిస్తున్నాడు. కాగా, రోహిత్ శర్మ 2021లో టీమ్ఇండియా ఫుల్‌టైమ్ కెప్టెన్‌గా బాధ్యతలు అందుకున్నాడు. .2022 టీ20 వరల్డ్‌కప్‌లో సెమీస్‌లో భారత్ ఓడింది. కానీ ఆ తర్వాత వరుసగా ఆడిన మూడు ఐసీసీ టోర్నీల్లో రోహిత్ కెప్టెన్సీలోనే భారత్ ఫైనల్‌కు వెళ్లింది. అతడి కెప్టెన్సీలో టీమ్ఇండియా తొమ్మిది నెలల వ్యవధిలో రెండుసార్లు ఐసీసీ టోర్నమెంట్ ఛాంపియన్‌గా నిలిచింది.




# చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లకు గ్రీన్ సిగ్నల్

**• కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం కీలక ప్రకటన**

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే న్యూస్. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఇంటర్నేషనల్, ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డుకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ మేరకు అనుమతి లభించినట్లు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం శనివారం ప్రకటించింది. ప్రభుత్వం, సంబంధిత అధికారులు సూచించిన నిర్దిష్ట నిబంధనలు, షరతులకు అనుగుణంగానే చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణ ఉంటుందని తెలిపింది. 'ఇంటర్నేషనల్, ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించడానికి కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌కు హోం శాఖ, కర్ణాటక ప్రభుత్వం అనుమతి మంజూరు చేసిందని ప్రకటించడానికి మేం సంతోషిస్తున్నాం' అని కర్ణాటక రాష్ట్ర క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో పేర్కొంది. దీంతో 2026 ఐపీఎల్‌లో ఆర్సీబీ హోం గ్రౌండ్ మ్యాచ్‌లు చిన్నస్వామిలోనే నిర్వహించనున్నారు. ఈ వార్తతో ఆర్సీబీ ఫ్యాన్స్‌లో జోష్ నిండినట్లైంది.కాగా, 2025 ఐపీఎల్‌లో ఆర్సీబీ ఛాంపియన్‌గా నిలవడంతో జూన్ 04న చిన్నస్వామి స్టేడియంలో సక్సెస్ సంబరాలు నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు ఊహించిన దానికంటే అధికంగా అభిమానులు రావడంతో స్టేడియం బయట తొక్కిసలాట జరిగింది. ఈ తొక్కిసలాటలో ఘటనలో 11 మంది మృతి చెందారు. మరో 50 మందికి పైగా గాయపడ్డారు. దీంతో ఈ ఘటనపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ జాన్ మైకెల్ డి.కున్హా నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం జ్యుడిషియల్ కమిషన్ వేసింది.చిన్నస్వామి స్టేడియం మ్యాచ్‌ల నిర్వహణకు సురక్షితం కాదని ఈ కమిషన్ తేల్చింది. దీంతో ఆ తర్వాత ఈ స్టేడియంలో నిర్వహించేందుకు షెడ్యూల్ చేసిన అన్ని మ్యాచ్‌లను షిఫ్ట్ చేశారు. తర్వాత కర్ణాటక డొమెస్టిక్ మహారాజా ట్రోఫీని కూడా ఆగస్టులో మైసూరుకు తరలించారు.

# సెమీఫైనల్లో 165 పరుగులతో సౌరాష్ట్ర ఊచకోత



విజయ్ హజారే ట్రోఫీ సెమీఫైనల్ పోరులో ఒక కొత్త స్టార్ ఉదయించాడు. అతనే సౌరాష్ట్ర బ్యాటర్ విశ్వరాజ్ జడేజా. పంజాబ్‌తో జరిగిన చావోరేవో తేల్చుకోవాల్సిన మ్యాచ్‌లో జడేజా ఆడిన ఇన్నింగ్స్ చూస్తే ఎవరైనా సరే ఫిదా అవ్వాల్సిందే. ఏకంగా 292 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో ఒంటరి పోరాటం చేసి, తన జట్టును దర్జాగా ఫైనల్‌కు చేర్చాడు. పంజాబ్ బౌలర్లను ముప్పుతిప్పలు పెడుతూ ఆయన బాదిన సెంచరీ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పంజాబ్ నిర్దేశించిన 292 పరుగుల టార్గెట్‌ను చూసి సౌరాష్ట్ర కష్టాల్లో పడుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఓపెనర్‌గా వచ్చిన విశ్వరాజ్ జడేజా ఆలోచనలు వేరేలా ఉన్నాయి. కెప్టెన్ హార్విక్ దేశాయ్‌తో కలిసి మొదటి వికెట్‌కు ఏకంగా 172 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కెప్టెన్ అవుట్ అయినా జడేజా ఏమాత్రం తగ్గలేదు. ప్రేరక్ మన్కడ్‌తో కలిసి మరో సెంచరీ పార్టనర్‌షిప్‌తో పంజాబ్ ఆశలపై నీళు చల్లాడు. కేవలం 127 బంతుల్లోనే 18 ఫోర్లు, 3 భారీ సిక్సర్లతో నాకౌట్ 165 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. 129 స్ట్రైక్ రేట్‌తో ఆయన ఆడిన తీరు చూస్తుంటే.. త్వరలో ఐపీఎల్ లేదా టీమ్ ఇండియా తలుపు తట్టడం ఖాయమనిపిస్తోంది. ఈ ఇన్నింగ్స్‌లో జడేజాకు ఒక చిన్న అదృష్టం కూడా తోడైంది. 120 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పంజాబ్ ఫీల్డర్ ఒక సులువైన క్యాచ్‌ను జారవిడిచాడు. ఆ తర్వాత విశ్వరాజ్ వెనక్కి తిరిగి చూడలేదు. పంజాబ్ బౌలర్లు ఎన్ని రకాలుగా ప్రయత్నించినా, ఏ బంతిని ఎక్కడ వేయాలో తెలిసినట్లుగా జడేజా విరుచుకుపడ్డాడు. తప్పుడు షాట్లకు పోకుండా, క్లాసిక్ క్రికెటింగ్ షాట్లతో పరుగుల వరద పారించాడు. ఈ విజయంతో సౌరాష్ట్ర 2022-23 సీజన్ తర్వాత మళ్ళీ ఫైనల్లో అడుగుపెట్టింది. విశ్వరాజ్ జడేజా ఈ ఒక్క మ్యాచ్‌తోనే మెరిసిన ఆటగాడు కాదు. ఈ సీజన్ విజయ్ హజారే ట్రోఫీలో ఆయన ఫామ్ భీభత్సంగా ఉంది. ఆడిన 9 మ్యాచ్‌ల్లో 67 సగటుతో 500 కి పైగా పరుగులు సాధించాడు. ఇందులో మూడు సెంచరీలు ఉండటం విశేషం. గుజరాత్, ఢిల్లీ వంటి బలమైన జట్లపై కూడా కీలక ఇన్నింగ్స్‌లు ఆడి జట్టుకు వెన్నెముకగా నిలిచాడు. జనవరి 18న జరగబోయే ఫైనల్ మ్యాచ్‌లో విదర్భతో సౌరాష్ట్ర తలపడనుంది. ఇదే జోరును ఫైనల్లోనూ కొనసాగించి జట్టుకు కప్పు అందించాలని జడేజా కసిగా ఉన్నాడు.

# చిత్తుగా ఓడిన ముంబై ఇండియన్స్!

వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్)2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు మరో ఘోర పరాజయం ఎదురైంది. యూపీ వారియర్స్‌తో శనివారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా విఫలమైన ముంబై ఇండియన్స్ 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. యూపీ కెప్టెన్ మెగ్‌లాన్నింగ్ విధ్వంసకర బ్యాటింగ్‌తో ముంబై పతనాన్ని శాసించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 187 పరుగులు చేసింది. మెగ్ లాన్నింగ్(45 బంతుల్లో 11 ఫోర్లు, 2 సిక్స్‌లతో 70), ఫోబే లిట్చ్‌ఫీల్డ్(37 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించారు. ముంబై బౌలర్లలో నాట్ సివర్ బ్రంట్ రెండు వికెట్లు తీయగా.. అమెలియా కేర్ మూడు వికెట్లు పడగొట్టింది. నికోలా కేరీ, హీలీ మాథ్యూస్, అమన్‌జోత్ కౌర్ తలో వికెట్ తీసారు. అనంతరం ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 165 పరుగులే చేసి ఓటమిపాలైంది. అమెలియా కేర్(28 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 49 నాటౌట్), అమన్‌జోత్ కౌర్(24 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 41 నాటౌట్) పోరాడినా ఫలితం లేకపోయింది. భారత బౌలర్లో శిఖా పాండే(2/30) రెండు వికెట్లు తీయగా.. క్రాంతి గౌడ్, సోఫీ ఎక్లేస్టోన్, దీప్తి శర్మ, చోలే ట్రయాన్ తలో వికెట్ తీసారు. లక్ష్యచేధనలో ముంబై బ్యాటర్లు తేలిపోయారు. ఓపెనర్లు హీలీ మాథ్యూస్(13), సజీవన్ సజన(10) నిరాశపర్చారు.

# యువరాజ్, లారా నా ఆల్‌టైమ్ ఫేవరేట్ క్రికెటర్లు

**టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ**

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ క్రికెటర్ ఎవరో చెప్పాడు. టీమిండియా క్రికెట్ దిగ్గజాలైన సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల పేర్లు కాకుండా ఇతర పేర్లు చెప్పడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా ఒకరి పేరు కాకుండా ఈ 14 ఏళ్ల కుర్రాడు ఇద్దరు ఆటగాళ్లు తన ఆల్‌టైమ్ ఫేవరేట్ అని పేర్కొన్నాడు. ఇందులో ఒకరు భారత ఆటగాడు ఉండగా.. మరొకరు విదేశీ ప్లేయర్ ఉన్నాడు. ఐసీసీ అండర్ 19 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ ఈ విషయాన్ని వెల్లడించాడు. టోర్నీ నిబంధనల ప్రకారం ప్రతీ ప్లేయర్ తమను తాము పరిచయం చేసుకోవాల్సి ఉంటుంది. తమ బ్యాటింగ్, బౌలింగ్ శైలితో పాటు ఫేవరేట్ క్రికెటర్ల పేరు చెప్పాలి. అంతేకాకుండా బ్యాటర్లు అయితే తమ ఫేవరేట్ షాట్, బౌలర్లు అయితే తమ ఫేవరేట్ బాల్ ఏంటో తెలియజేయాలి. ఇందుకు సంబంధించిన వీడియోలను ప్రతీ మ్యాచ్‌అబ్రశ్రీశ్రీలో ప్లే చేస్తుంటారు. బ్యాటింగ్‌కు వచ్చిన తర్వాత బ్యాటర్ల వీడియోలు.. బౌలింగ్ చేస్తున్న బౌలర్ల వీడియోలను చూపిస్తారు. ఈ క్రమంలోనే వైభవ్ సూర్యవంశీ తన ఫేవరేట్ ప్లేయర్ల పేర్లు వెల్లడించాడు. టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్, వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా తమ ఆల్‌టైమ్ ఫేవరేట్ క్రికెటర్లు అని చెప్పుకొచ్చాడు. తనకు పుల్ షాట్ అంటే చాలా ఇష్టమని పేర్కొన్నాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. జనవరి 15(గురువారం)న ప్రారంభమైన అండర్ 19 ప్రపంచకప్‌లో భారత్.. తమ తొలి మ్యాచ్‌ను అమెరికాతో ఆడింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ(2) విఫలమైనా.. భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్ ద్వారా వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. అండర్ 19 ప్రపంచకప్ ఆడిన అతి పిన్న భారత ప్లేయర్‌గా నిలిచాడు. 14 ఏళ్ల 294 రోజుల వయసులో వైభవ్ సూర్యవంశీ అండర్ 19 ప్రపంచకప్ బరిలోకి దిగాడు. ఈ క్రమంలో కుమార్ కుశాగ్ర రికార్డ్‌ను అధిగమించాడు. అతను 15 ఏళ్ల 88 రోజుల వయసులో అండర్ 19 ప్రపంచకప్ ఆడాడు. 2020లో జరిగిన టోర్నీలో అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. తాజాగా ఈ రికార్డ్‌ను వైభవ్ సూర్యవంశీ బ్రేక్ చేశాడు.



# భక్తి పారవశ్యంలో మునిగిపోయిన స్టార్ క్రికెటర్లు



భారత్, న్యూజిలాండ్ మధ్య జరగనున్న నిర్ణయాత్మకమైన మూడో వన్డే కోసం టీమిండియా ఇప్పటికే ఇండోర్ చేరుకుంది. సిరీస్ 1-1 తో సమానంగా ఉండటంతో, గెలుపు గుర్రం ఎక్కాలనే కసితో ఆటగాళ్లు ఉన్నారు. అయితే మైదానంలో చెమటోడ్చడమే కాకుండా, దైవబలం కోసం టీమిండియా స్టార్ ప్లేయర్లు ఇప్పుడు ఆధ్యాత్మిక బాట పట్టారు. ఇండోర్‌కు అతి సమీపంలో ఉన్న ఉజ్జయినిలోని మహాకాళేశ్వర జ్యోతిర్లింగాన్ని విరాట్ కోహ్లీ, కుల్దీప్ యాదవ్ శనివారం తెల్లవారుజామున సందర్శించుకున్నారు. భారత క్రికెట్ జట్టులో ఇప్పుడు ఆధ్యాత్మిక ధోరణి బాగా కనిపిస్తోంది. కీలకమైన మ్యాచ్‌లకు ముందు ఆటగాళ్లు ఉజ్జయిని మహాకాళుడిని దర్శించుకోవడం ఒక ఆనవాయితీగా మారింది. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు జరిగే అత్యంత పవిత్రమైన భస్మ హారతిలో విరాట్ కోహ్లీ, స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ పాల్గొన్నారు. సుమారు రెండు గంటల పాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపిన వీరు, నంది హాల్‌లో కూర్చుని పరమశివుని నామస్మరణలో మునిగిపోయారు. గర్భాలయ చౌకట్ నుంచి స్వామివారిని దర్శించుకుని జలాభిషేకం చేశారు. ఆలయ కమిటీ వారికి స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని బహుకరించింది. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఉజ్జయిని మహాకాళేశ్వరాలయం అత్యంత విశిష్టమైనది. ఇది దక్షిణాభిముఖ జ్యోతిర్లింగం కావడం దీని ప్రత్యేకత. ఇక్కడ జరిగే భస్మ హారతి ప్రపంచ ప్రసిద్ధి చెందింది. ఈ ఆలయంలో పూజలు చేస్తే అకాల మృత్యు భయం తొలగిపోతుందని, తలపెట్టిన కార్యాల్లో విజయం సిద్ధిస్తుందని భక్తుల నమ్మకం. అందుకే కేవలం క్రికెటర్లే కాదు, బాలీవుడ్ సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు తమ కెరీర్‌లో కష్టకాలం ఎదురైనప్పుడు లేదా పెద్ద విజయాలు సాధించినప్పుడు ఇక్కడికి వస్తుంటారు. కెఎల్ రాహుల్, గౌతమ్ గంభీర్ కూడా నిన్ననే ఈ ఆలయాన్ని సందర్శించడం విశేషం

ఆదివారం,
జనవరి 18, 2026

నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక




# యుఫోరియా అందరికీ కనెక్ట్ అవుతుంది



## ట్రైలర్ విడుదలలో దర్శకుడు గుణశేఖర్


'యుఫోరియా'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు దర్శకుడు గుణశేఖర్. ఆయన దర్శకత్వంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రమిది . ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా గుణ శేఖర్ మాట్లాడుతూ ఈ సినిమా అందరినీ ఆలోచింపచేస్తుందన్నారు. యుఫోరియా'కు ప్రతి కుటుంబంలో ఒకరు కనెక్ట్ అవుతారు. కొత్త వాళ్లతో ఈ సినిమా చేయాలని 6 నెలలు ఆడిషన్స్ చేశాం. 20 మంది కొత్తవారిని తీసుకున్నాం. టీనేజ్ అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ముఖ్యమైన వయసు. ఈ సినిమాలోని ప్రధాన పాత్రల్లో నటించినవారు అందరూ టీనేజ్ వాళ్లే. కథ వింటున్నప్పుడే సారా అర్జున్ అయితే బాగుంటుందని నిర్మాత నీలిమ చెప్పింది. సారా అర్జున్ నటిస్తేనే ఈ సినిమా తీద్దాం లేదంటే ఆపేద్దాం అని ఆమెతో చెప్పా. రేపు సినిమా చూశాక కూడా అందరూ ఇదే అంటారు. అంత గొప్పగా నటించింది. ఈ అమ్మాయి వయసు 17 ఏళ్లు అయినా.. చాలా ఉన్నతంగా ఆలోచిస్తుంది. ఈ రోజుల్లో ఇలాంటి కథ కచ్చితంగా ప్రేక్షకుల చెప్పాలి అని వెంటనే ఓకే చేసేసిందని అన్నారు. ఇందులో ఎంతో కీలకమైన మరో పాత్ర వింధ్య.. ఈ పాత్ర కోసం భూమికని తీసుకుందాం అని నీలిమ చెప్పగానే వద్దు అన్నాను. ఎందుకంటే భూమికను తల్లి పాత్రలో చూడడం నాకు ఇష్టం లేదు. తను ఎప్పటికీ నాకు ఒక్కడు'లో స్వప్నగానే కనిపిస్తుంది. కానీ, ఆమె అయితేనే ఈ పాత్రకు న్యాయం చేస్తుందనిపించింది. వెళ్లి అడగ్గానే కొడుతుందేమో అనుకున్నా.. స్క్రిప్ట్ చదివి ఓకే చేసింది. కొందరు నటీమణులు కేవలం గ్లామర్ పాత్రలే చేస్తామంటున్నారు. భూమిక ఈ సినిమాలో 17 ఏళ్ల అబ్బాయికి అమ్మగా నటించి వాటిని బ్రేక్ చేసింది. 'యుఫోరియా' రిలీజ్ అయిన తర్వాత ఆమె కచ్చితంగా

# ఫైర్ మీదున్నా... నిశ్శబ్దంగా పనిచేస్తున్నా! : రామ్ చరణ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తన తర్వాతి సినిమా కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న భారీ యాక్షన్ డ్రామా 'పెద్ది' కోసం ఆయన కఠినంగా కసరత్తులు చేస్తున్నారు. తాజాగా జిమ్‌లో వర్కౌట్ చేస్తున్న ఫొటోలను పంచుకున్న చరణ్.. "ఫైర్ మీదున్నా... నిశ్శబ్దంగా పనిచేస్తున్నా!!! తర్వాతి సవాల్‌కు సిద్ధం" అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ఈ సినిమా షూటింగ్ అత్యంత వేగంగా జరుగుతోంది. గతేడాది డిసెంబర్‌లో ఢిల్లీ షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఆ షెడ్యూల్‌లో రామ్ చరణ్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇచ్చారని సినిమాటోగ్రాఫర్ రత్నవేలు ప్రశంసించారు. ఈ నెలాఖరు నాటికి సినిమా టాకీ పార్ట్ మొత్తం పూర్తయ్యే అవకాశం ఉందని సమాచారం. హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన భారీ సెట్‌లో, ప్రముఖ స్టంట్ మాస్టర్ శామ్ కౌశల్ ఆధ్వర్యంలో ఓ కీలకమైన ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు.వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇందులో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, నవీన్ నూలి ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. పాన్-ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాను మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# హిట్టు కొట్టి చూపించా వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా : శర్వానంద్



'నారీ నారీ నడుమ మురారి'తో చెప్పి మరీ హిట్టు కొట్టాన'ని కథానాయకుడు శర్వానంద్ అన్నారు. ఈ కథ విన్న తొలిరోజు నుంచే ఇది తనకెంతో నమ్మకాన్ని కలిగించిందని.. ఈ సినిమా ఎప్పుడు విడుదల చేసినా తప్పకుండా బ్లాక్‌బస్టర్ అవుతుందని ముందే ఊహించానని.. ఇప్పుడా నమ్మకం నిజమైనందుకు ఆనందంగా ఉందని తెలిపారు. శర్వా హీరోగా నటించిన ఈ సినిమాని రామ్ అబ్బరాజు తెరకెక్కించారు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించారు. సంయుక్తా మేనన్, సాక్షి వైద్య కథానాయికలు. నరేశ్, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఇటీవల విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు శ్రీను వైట్ల అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో శర్వానంద్ మాట్లాడుతూ.. 'ఇది నాకు చాలా ఎమోషనల్ మూమెంట్. హిట్ కొడతానని చెప్పి మరీ కొట్టాను. సంక్రాంతికి రావాలన్న నా కల నెరవేర్చినందుకు నిర్మాత అనిల్‌కు ధన్యవాదాలు. నేను చాలా రోజులుగా హిట్ కోసం ఎదురు చూస్తున్నా. నాకు ఆ హిట్ ఇచ్చిన దర్శకుడు రామ్ అబ్బరాజుకు కృతజ్ఞతలు. ఈ చిత్రానికి మరో హీరో నరేశ్. మా నాన్న పాత్ర పోషించారు. సినిమా చూసిన వాళ్లంతా 'చాలా రోజుల తర్వాత ఇంతలా నవ్వుకున్నామ'ని చెప్తుంటే ఆనందంగా అనిపించింది. నేనెప్పుడు సంక్రాంతికి వచ్చినా అన్ని సినిమాలు ఆడతాయి. అందుకే ఇకపై ప్రతి సంక్రాంతికి నాకోసం ఒక స్లాట్ పక్కన పెట్టండి ..వచ్చే సంక్రాంతికి మళ్లీ వస్తా. శ్రీను వైట్ల దర్శకత్వంలో మైత్రీ మూవీస్ నిర్మించనున్న నా తదుపరి సినిమా పండక్కే వస్తుందని అన్నారు. పండగ చివర్లో రావడం వల్ల ఎక్కువ థియేటర్లు ఇవ్వలేకపోయాం. కానీ, వచ్చే వారం నుంచి స్క్రీన్స్ పెరగబోతున్నాయి. ఇది చాలా పెద్ద హిట్ కొట్టబోతుందని అన్నారు నిర్మాత దిల్‌రాజు.

# సౌత్ స్టార్ హీరో నన్ను అవమానించాడు: తమన్నా

తెలుగు చిత్ర పరిశ్రమలో మిల్కీ బ్యూటీ తమన్నా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. దాదాపు పదిహేను సంవత్సరాలకు పైగా హీరోయిన్‌గా కొనసాగుతూ, టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. కథానాయికగా మాత్రమే కాకుండా, ఐటెం సాంగ్స్‌లోనూ తనదైన స్టైల్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా తన కెరీర్‌లో ఎదురైన ఒక చేదు అనుభవాన్ని బయటపెట్టింది.

ఒక సినిమా షూటింగ్ సమయంలో తనను ఓ బోల్డ్ సీన్ చేయమని అడిగారని, అందులో ఇంటిమసీ ఎక్కువగా ఉండటంతో తాను అసౌకర్యంగా భావించి నిరాకరించినట్లు చెప్పింది. ఆ విషయం సదరు సౌత్ స్టార్ హీరోకు నచ్చలేదని, సెట్‌లో అందరి ముందే తనపై అరిచి, హీరోయిన్‌ను మార్చేయాలని పేర్కొంటూ, అవమానించాడని తెలిపింది. ఆ సమయంలో తనకు తీవ్రంగా బాధ కలిగిందని తమన్నా వెల్లడించింది. అయితే ఆ హీరో తర్వాత తన వద్దకు వచ్చి క్షమాపణలు చెప్పినట్లు కూడా తెలిపింది. అయినా, ఆ హీరో ఎవరో మాత్రం చెప్పకపోవడంతో అభిమానుల్లో ఆసక్తి, చర్చ మొదలయ్యాయి.



# బాలీవుడ్‌లో రెహమాన్ వ్యాఖ్యల దుమారం..

## తిరిగి హిందువుగా మారాలన్న వీహెచ్‌పీ



ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ బాలీవుడ్‌లో తనకు అవకాశాలు తగ్గడంపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా స్పందించింది. రెహమాన్ తిరిగి హిందూ మతంలోకి మారితే మంచిదని వీహెచ్‌పీ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సల్ వ్యాఖ్యానించారు.ఇటీవల బీబీసీ ఏషియన్ నెట్‌వర్క్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడుతూ.. గత ఎనిమిదేళ్లుగా హిందీ చిత్ర పరిశ్రమలో తనకు అవకాశాలు తగ్గాయని, దీనికి ఇండస్ట్రీలో మారిన 'పవర్ షిఫ్ట్ ఒక కారణమైతే, 'మతతత్వం' కూడా మరో కారణం కావచ్చని అభిప్రాయపడ్డారు. ఈ విషయం తనకు నేరుగా ఎవరూ చెప్పకపోయినా, పుకార్ల రూపంలో తెలిసిందని పేర్కొన్నారు.రెహమాన్ వ్యాఖ్యలను వినోద్ బన్సల్ తప్పుబట్టారు. "తనకు ఎందుకు పని దొరకడం లేదో ఆత్మపరిశీలన చేసుకోకుండా, మొత్తం పరిశ్రమ వ్యవస్థను నిందించడం సరికాదు. ఒకప్పుడు హిందువుగానే ఉన్న రెహమాన్ ఇలాంటి వ్యాఖ్యలతో ఏం నిరూపించాలనుకుంటున్నారు?" అని ఆయన ప్రశ్నించారు.మరోవైపు, రెహమాన్ వ్యాఖ్యలతో సినీ పరిశ్రమలోని కొందరు విభేదించారు. ప్రముఖ రచయిత జావేద్ అక్తర్ స్పందిస్తూ.. హిందీ పరిశ్రమలో మతపరమైన వివక్ష లేదని, దిలీప్ కుమార్ (యూసుఫ్ ఖాన్), షారుఖ్ ఖాన్ వంటి ఎందరో కళాకారులు అగ్రస్థానంలో ఉన్నారని గుర్తుచేశారు. పేరు చెప్పడానికి ఇష్టపడని ఒక ప్రముఖ నిర్మాత-దర్శకుడు కూడా రెహమాన్ వ్యాఖ్యలను 'చౌకబారు విమర్శ'గా కొట్టిపారేశారు. రెహమాన్ సంగీతంలో నాణ్యత తగ్గడం, అధిక ఫీజు డిమాండ్ చేయడం, ఆలస్యంగా పాటలు ఇవ్వడం వల్లే అవకాశాలు తగ్గాయని, అంతేకానీ మతపరమైన కోణం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలతో హిందీ చిత్ర పరిశ్రమలో కొత్త చర్చ మొదలైంది.